మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
ఆదివారం | 2 | ఆగస్టు | 2026 | పేజీలు: 14

## డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల సహకారం అవసరం



అక్టోబర్ 3 నాటికి స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీకి అందరూ కృషి చేయాలి

డ్రాఫ్ట్ ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి

డీఆర్ఓ ఖాజావలి

4 లో

సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్పం.. ఒకే వేదికపైకి

వారసత్వ పరిరక్షణలో యువతదే కీలక పాత్ర

ఆధునిక ఆవిష్కరణలతో అనుసంధానిస్తూ ముందడుగు వేయాలి

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





పి.మీరాహుస్సేన్ ఖాన్

-విజయవాడ, మనంబ్యూరో

# సప్తసింధు 2026 సృజనాత్మక సంగమం

9 లో



## పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా

8 లో

అర్హుల ఇంటికే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

జిల్లాలో 2,24,793 మంది లబ్ధిదారులకు రూ. 98.12 కోట్లు

పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు

## ఉమ్మడి కృష్ణాజిల్లా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

రూ.98 లక్షలతో ఆధునీకరించిన జిల్లా పరిషత్ సమావేశ మందిరం ప్రారంభం

జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణ, ఆదాయ వృద్ధికి ప్రత్యేక చర్యలు

మహిళా ఉద్యోగుల సంక్షేమానికి క్రెచ్, మహిళా విశ్రాంతి గది ప్రారంభం

జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహణ

సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఎం నవీన్, నూజివీడు సబ్ కలెక్టర్ బి వినూత్న, కృష్ణాజిల్లా సహాయ కలెక్టర్ నమత అగర్వాల్, ఉమ్మడి కృష్ణాజిల్లా అధికారులు



10 లో

## పేదలకు ఉచిత న్యాయ సలహా
# కేంద్రాలు ప్రారంభించిన బీజేపీ



**విజయవాడ, తూర్పు ఆగస్టు 1 (మనం న్యూస్):** పేదలు, నిరుపేదలు, పార్టీ కార్యకర్తలకు న్యాయ సహాయం అందుబాటు లోకి తీసుకురావాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత న్యాయ సలహా కేంద్రాలను ప్రారంభించింది. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఈ సేవలను ప్రారంభించారు.బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాష్ట్ర కార్యాలయంతో పాటు అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో ఇద్దరు న్యాయవాదులు అందుబాటులో ఉండి ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తారని తెలిపారు. అవసరమైతే కేసుల నిర్వహణకు కూడా న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు. ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర కార్యాలయ ఇన్చార్జి ఉప్పలపాటి శ్రీనివాస రాజు మాట్లాడుతూ, ఇప్పటికే కొనసాగుతున్న 'జనతా వారధి' కార్యక్రమానికి కొనసాగింపుగా ఈ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. న్యాయపరమైన సమస్యలు ఎదుర్కొంటున్న పేదలకు ఉచిత సలహాలు, సహాయం అందించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. యువ న్యాయవాదులకు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యాధార చట్టం (బీఎస్ఏ), ట్రయల్ కోర్టు వ్యవహారాలు, రిట్ పిటిషన్లు, ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు తదితర అంశాలపై నెలకు ఒకసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డబ్బుల్లేక న్యాయం దూరం కాకూడదనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఉచిత న్యాయ సలహా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జూపూడి రంగరాజు, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, పార్టీ అధికార ప్రతినిధి షేక్ బాజీ, ఉమామహేశ్వర రెడ్డి, బాసిన హనుమంతు రావు, వెన్న హేమంత్, కాశీ అన్నపూర్ణ, పిట్టల గోవింద్, జన్ను శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి అత్యాధునిక కంటి ఆపరేషన్ థియేటర్

**▶▶ ఇక స్థానికంగానే నేత్ర శస్త్రచికిత్సలు!**

**మచిలీపట్నం ఆగస్టు 1(మనం న్యూస్ ):** అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కృష్ణాజిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఈ సదుపాయం అందుబాటులోకి రానుంది. జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, వైస్ చైర్మన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లోకనాథం దయాకర్, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ జి. భానుమూర్తి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. అవనిగడ్డ నియోజకవర్గంలో లంక గ్రామాలు అధికంగా ఉండటంతో కంటి వైద్య సేవలు అందుబాటులో లేక ప్రజలు శస్త్రచికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్య విభాగం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ జి. భానుమూర్తి ఆసుపత్రికి మంజూరైన అత్యాధునిక పరికరాలు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సాధించిన పురోగతిని ఎమ్మెల్యేకు వివరించారు. కొత్త సదుపాయాల ద్వారా అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్యం, శస్త్రచికిత్సలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో జిల్లా అంధత్వ నివారణ అధికారి



చేసిన కృషిని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అభినందించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ఇది కీలక అడుగని పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన బొండా ఉమా

**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 1 (మనం న్యూస్):** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 36వ డివిజన్ రామకోటి మైదానం, కుసుమ హరినాథ్ గుడి ప్రాంతంతో పాటు 33వ డివిజన్ సత్యనారాయణపురంలోని చల్లపల్లి వారి వీధి, కొమ్ము వారి వీధిలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం నుంచే అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దే సామాజిక భద్రత పింఛన్లు అందిస్తూ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.ఎన్నికల హామీ



మేరకు వృద్ధులు, వితంతువుల పింఛన్ను రూ.4 వేలకూ, వికలాంగుల పింఛన్ను రూ.6 వేలకూ పెంచి అందిస్తున్నామని చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, 'తల్లికి వందనం', మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఒకవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే, మరోవైపు నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని బొండా ఉమా తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో భవిష్యత్తులో మరింత సేవ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, మాజీ కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు, గార్లపాటి విజయకుమార్, నాలం కోటేశ్వరరావు, పొట్లూరి కృష్ణప్రసాద్, చిలువేరు శ్రీనివాస్, మద్దినేని సుబ్రహ్మణ్యం, నందేటి లక్ష్మీనారాయణ సింగ్, నాగయ్య, సోమన అనిల్, కుమార్, శోభనా చలం, కుందా వెంకటేశ్వరరావు, వల్లూరు సుబ్బారావు, యాబాజీ మహేష్, దారపనేని సతీష్ చంద్రమౌళి, ఇమ్మడి శ్రీరాం ప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షుడు నమ్మి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల ఇంటికే ఎన్టీఆర్ భరోసా..

**▶▶ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ**

**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 1 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద సెంట్రల్ నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు శనివారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రతి నెల తొలి తేదీన అందించే వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, డయాలసిస్ బాధితుల పెన్షన్లను సంబంధిత సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అందజేశారు.డివిజన్ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, డివిజన్ ఇన్చార్జి వల్లభనేని సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సమయానికి పెన్షన్ అందేలా పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ప్రభుత్వానికి



కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అర్హుల ఇంటి వద్దకే సేవలు అందిస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బూత్ ఇన్చార్జులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెన్షన్ల పంపిణీని విజయవంతంగా నిర్వహించారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీపతి అర్జున్‌కు కృత్రిమ కాలు అమరిక



**▶▶ మరో జీవితానికి కొత్త ఆశ!**

**మచిలీపట్నం, ఆగస్టు 1(మనం న్యూస్):** సేవే మా లక్ష్యం - సహాయమే మా కర్తవ్యం' అనే నినాదంతో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ మరో నిరుపేద దివ్యాంగుడి జీవితంలో వెలుగులు నింపే సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంతో ఇప్పటి వరకు మొత్తం 6 మందికి కృత్రిమ కాళ్ళను పెట్టించటం జరిగినది. బాపట్ల జిల్లా, వేమూరు మండలం, చావలి గ్రామానికి చెందిన శ్రీ శ్రీపతి అర్జున్ కృత్రిమ కాలు అశోక్ బాబు ద్వారా అమర్చివ్వవలసిందిగా స్ఫూర్తి ఫౌండేషన్ను ఆశ్రయించారు. ఈ అభ్యర్థన అందిన వెంటనే స్పందించిన ఫౌండేషన్ సభ్యులు పూర్తి వివరాలు సేకరించి, హైదరాబాద్లోని భారత్ వికాస్ పరిషత్ వారి సహకారంతో నిపుణులైన వైద్యుల ద్వారా కృత్రిమ కాలు అమర్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలై 31వ తేదీ రాత్రి మచిలీపట్నం నుండి హైదరాబాద్కు శ్రీపతి అర్జున్ ని తీసుకెళ్లారు. ఆగస్టు 1వ తేదీ ఉదయం ఆయన కాలుకు అవసరమైన కొలతలు తీసుకుని, వాటికి అనుగుణంగా ప్రత్యేకంగా కృత్రిమ కాలును తయారు చేసి విజయవంతంగా అమర్చారు. దీంతో శ్రీపతి అర్జున్ తిరిగి సాధారణ జీవితాన్ని ప్రారంభించే అవకాశం లభించింది. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడంలో బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు విశేష సహకారం అందించారు. తన సొంత వాహనంతో పాటు డ్రైవర్ను ఏర్పాటు చేసి, శ్రీపతి అర్జున్ ని మరియు స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులను హైదరాబాద్కు పంపించి తన సేవాభావాన్ని చాటుకున్నారు. కృత్రిమ కాలు అమర్చుకున్న అనంతరం శ్రీపతి అర్జున్ మరియు వారి కుటుంబ సభ్యులు తమకు అండగా నిలిచిన భారత్ వికాస్ పరిషత్, శ్రీవరికూటి అశోక్ బాబు , అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, జీవితాంతం రుణపడి ఉంటామని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు ఫణి కుమార్ , మణిబాబు మాట్లాడుతూ, 'మన చిన్న సహాయం ఒకరి జీవితంలో పెద్ద మార్పును తీసుకురాగలదు. అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ప్రజల ఆశీస్సులు, దాతల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాము' అని తెలిపారు.

# కొమరవోలులో కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**పామర్రు, ఆగస్టు 01 (మనం న్యూస్):** పామర్రు మండల పరిధిలో కొమరోలు గ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి పురుగుమందును సేవించి ఆత్మహత్యయత్నంకి పాల్పడ్డాడు. పోలీసుల అందించిన సమాచారం మేరకు కొమరోలు ఎస్సీ కాలనీకి చెందిన కారే మహేష్ బాబు (32) ఇంట్లో తలెత్తిన కలహాలతో పురుగు ముందు సేవించి ఆత్మహత్య ప్రయత్నంకి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పామర్రు ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఇంటింటి తెలుగుదేశం-వృద్ధులకు ఇంటి వద్దే పెన్షన్లు



**విజయవాడ, పశ్చిమ ఆగస్టు 1 (మనం న్యూస్)ః** పశ్చిమ నియోజకవర్గం 52వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షుడు ఈగల సాంబ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రావిచెట్టు సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమానికి టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్దా వెంకన్న, నూర్ భాషా చైర్మన్ కె. నాగుల్ మీరా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించడంతో పాటు వృద్ధులకు ఇంటి వద్దే పెన్షన్లు అందజేశారు. కొండప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల తర్వాత పెన్షన్ను రూ.3 వేల వరకు పెంచగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రూ.4 వేల పెన్షన్ అందిస్తోందన్నారు. ఎన్నికల హామీల మేరకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ల పంపిణీ, 'తల్లికి వందనం' వంటి పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాలపై వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, ఎక్కడైనా అక్రమాలు జరిగి ఉంటే చర్చకు రావాలని మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్ను గుర్తు చేశారు. ప్రజలు గత ఎన్నికల్లో వైసీపీని 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారని, ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలని సూచించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర్లు (చంటి), ఈగల సాంబ, నందం భవానీ ప్రసాద్, గోలి శ్రీను, జనసేన 52వ డివిజన్ అధ్యక్షుడు నల్లబిల్లి కనకారావు, ఎస్. ఏడుకొండలు, గణప రాము, పాలంటి గంగాధర్, చీపుల్ల వెంకటేశ్వరరావు, తాడిచెట్టు అశోక్, దేవర కళ్యాణ్, దాసరి రమణ, నాగోటి వెంకటేష్, బోను నరేంద్ర, మాచర్ల నరసింహారావు, రాఘవ, కుంది రాము, కొల్లి దుర్గారావు, నాగరాజు, పాలంటి ఆదినారాయణ, శ్రీను, గుర్రం వెంకటేశ్వరరావు, నూకరాజు, సారేపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై వైఎస్సార్సీపీ పోరాటం



### 6 నుంచి రిలే దీక్షలు

**విజయవాడ, పశ్చిమ ఆగస్టు 1 (మనం న్యూస్)ః** డీఎస్సీ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు ప్రకటించారు. ఉద్యమ కార్యాచరణపై స్థానిక బ్రాహ్మణ వీధిలోని పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పరిశీలకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ, ఆగస్టు 2న పాల ఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్లో నిర్వహించే సమావేశానికి పార్టీ శ్రేణులు, నిరుద్యోగ యువత, డీఎస్సీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఉద్యమంలో భాగంగా ఆగస్టు 6 నుంచి 9 వరకు రిలే నిరాహార దీక్షలు, ఆగస్టు 10న భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువకులు విస్తృతంగా పాల్గొనేలా పార్టీ నాయకులు కృషి చేయాలని సూచించారు .డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ చైర్మన్లు బండి పుణ్యశీల, కర్నాటి రాంబాబు, తోలేటి శ్రీకాంత్, గౌస్ మొహిద్దీన్, మాజీ కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయరెడ్డి, ఎండి ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, శిరంశెట్టి పూర్ణ, యలకల చలపతిరావు, షేక్ హయత్తో పాటు రాష్ట్ర నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పరిశీలకులు పాల్గొన్నారు.

# ప్రతీ నియోజక వర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఇ పార్క్

**గుంటూరు, ఆగస్టు 1(మనం న్యూస్ ప్రతినిధి)ః** ప్రతీ నియోజక వర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఇ పార్క్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఇ.పి.సి) సమావేశం కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.ఎస్.ఎం.ఇ పార్క్ ఏర్పాటుకు పొన్నూరు మినహా అన్ని నియోజక వర్గాలలో భూములను గుర్తించడం జరిగిందని చెప్పారు. ప్రతి నియోజక వర్గంలో ఒక్కో మోడల్ లో ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని వివరించారు.జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లా ఎగుమతుల ప్రణాళిక ప్రతిపాదించడం జరిగిందన్నారు. దీనిపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. డి.ఐ.ఇ.పి.సి సమావేశంలో 11 ఎం.ఎస్.ఎం.ఇ సంస్థలకు పెట్టుబడి, వడ్డీ, విద్యుత్, సాంకేతిక అప్ గ్రేడేషన్ కింద రూ.1.53 కోట్ల రాయితీకి ఆమోదం తెలియజేసింది. జూలై 4 నుండి 30వ తేదీ వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ లో అందిన 55 దరఖాస్తులలో 24 దరఖాస్తులను నిర్దేశిత సమయంలో ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం ఉప సంచాలకులు ప్రదీప్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి,కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి.నజీనా బేగం, భూగర్భ జలాల శాఖ ఉప సంచాలకులు వందనం,మెప్మా పి.ఓ సింహాచలం, పర్యాటక అధికారి రమ్య,ఎ.పి.ఐ.ఐ.సి జోనల్ మేనేజర్ నరసింహారావు,రవాణా శాఖ అధికారి పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ లు సి.హెచ్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

**మచిలీపట్నం, ఆగస్టు 1 (మనం న్యూస్)ః** ఉమ్మడి కృష్ణా జిల్లాలో పెండింగ్లో ఉన్న వివిధ రకాల కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రెండో శనివారం అయిన సెప్టెంబర్ 12న ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని న్యాయస్థానాల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. లోక్ అదాలత్లో సివిల్ కేసులు, రాజీకి అనుకూలమైన క్రిమినల్ కేసులు, ఎక్సైజ్కు సంబంధించిన రాజీ కేసులు తదితర వివిధ రకాల కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా వ్యాజ్యదారులు తమ కేసులను త్వరగా ముగించుకోవచ్చని



పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా సమయం, ధనం ఆదా కావడంతో పాటు వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రజలు, వ్యాజ్యదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరస్పర రాజీ ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి విజ్ఞప్తి చేశారు.

# 2023 గ్రూప్-1 ట్రైనీ అధికారులకు విధి నిర్వహణలో మార్గదర్శనం చేసిన గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



### ఒకరోజు ప్రాక్టికల్ అవగాహన కార్యక్రమం

**గుంటూరు ఆగస్టు :1 (మనం న్యూస్ ప్రతినిధి)ః** శాంతిభద్రతల పరిరక్షణ, రాజకీయ ఒత్తిళ్లను అధిగమించే విధానం, ప్రజా సమస్యల పరిష్కారంపై క్షేత్రస్థాయి అనుభవాలను పంచుకున్న జిల్లా ఎస్పీ గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్లో 2023 గ్రూప్-1 నోటిఫికేషన్ ద్వారా ఎంపికై, 2026లో ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ శిక్షణ పొందుతున్న డీఎస్పీలు, ఆర్టీఓలు,ఎంపీడీఓలకు ఒకరోజు ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు పోలీస్ వ్యవస్థ పనితీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ట్రైనీ అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ విధానాల అమలు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లు, ప్రజా పాలనలో అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులు,ప్రజలకు సమర్థవంతమైన సేవలందించే విధానాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఎస్పీ ముఖ్య సూచనలు.ప్రభుత్వ విధానాల సమర్థ అమలు: ప్రభుత్వం రూపొందించే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.వృత్తి ధర్మం నిజాయితీతో సేవలు: విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిళ్లను అధిగమిస్తూ,సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా నిష్పాక్షికంగా,చట్టబద్ధంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొనే విధానం: క్షేత్రస్థాయిలో రాజకీయ జోక్యాలు లేదా ఒత్తిళ్లు ఎదురైనప్పుడు సమగ్రత, పారదర్శకత మరియు చట్టబద్ధతను పాటిస్తూ వ్యవహరించాల్సిన అవసరాన్ని తన అనుభవాల ద్వారా వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం: ప్రజల ఫిర్యాదులు, పరిపాలనాపరమైన సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు అనుసరించాల్సిన విధానాలను వివరించారు. అనంతరం ట్రైనీ అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా ఎస్పీ సమాధానాలు ఇచ్చి,వారి సందేహాలను నివృత్తి చేశారు. భావి సేవా జీవితంలో ప్రజలకు నిష్ఠతో,అంకితభావంతో సేవలందించి ఉత్తమ అధికారులుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమణమూర్తి, ఎస్బీ డీఎస్పీ ఆలహరి శ్రీనివాస్,ఐటీ కోర్ సీఐ నిశ్శర్ బాషా, ఆర్ఐలు సురేష్ బాబు,శ్రీహరి రెడ్డి,కృష్ణయ్య, ట్రైనింగ్ సూపర్వైజర్ చిన్నబాబు, అలాగే 31 మంది ట్రైనీ అధికారులు పాల్గొన్నారు.

# పాము కాటుకి గురై ఆపస్మారక స్థితికి చేరుకున్నవ్యవసాయ కార్మికుడు



**పామర్రు ఆగస్టు 01 (మనం న్యూస్ ):** మండల పరిధిలోని రిమ్మనుపూడి శివారు అంకమ్మ గుంట గ్రామంలో పాముకాటుకు గురై ఓ వ్యవసాయ కార్మికుడు ఆసుపత్రి పాలయ్యారు. సేకరించిన సమాచారం మేరకు హంకాంగ్టకు చెందిన దాసరి హరికృష్ణ(38) రాత్రి సమయంలో పాముకాటుకు గురయ్యారు. గమనించిన కుటుంబ సభ్యులు 108 ద్వారా మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి చికిత్స తరలించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పామూరు ఎస్సై కే శ్రీనివాస్ కేసు నమోదు జరుపుతున్నారు.

# డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల సహకారం అవసరం



**▶▶ అక్టోబర్ 3 నాటికి స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీకి అందరూ కృషి చేయాలి**

**▶▶ డీఆర్ఓ ఖాజావలి**

**గుంటూరు, ఆగస్టు 1: (మనం న్యూస్ ప్రతినిధి)** : డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉన్న తప్పులు, లోపాలను సరిదిద్దుకునేందుకు రాజకీయ పార్టీలు, ఓటర్లు కు రెండు నెలల పాటు లభించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కె. ఖాజావలి కోరారు.శనివారం కలెక్టరేట్లో డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా,అనర్హుల పేర్లు తొలగించేలా రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు చేర్పించడం,తొలగించడం, సవరణలు,చిరునామా మార్పులు వంటి అంశాలకు సంబంధించి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు.ప్రతి నియోజకవర్గానికి త్వరలో 20 మంది అసిస్టెంట్ ఎలక్టోరల్ ఆఫీసర్లను నియమించనున్నట్లు డీఆర్ఓ తెలిపారు.వారి ద్వారా ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన,ఓటరు జాబితా సవరణలు వేగవంతంగా చేపడతామని చెప్పారు. అక్టోబర్ 3 నాటికి పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడమే లక్ష్యమని,ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సహకారం అందించాలని డీఆర్ఓ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో టీడీపీ తరపున శివరామయ్య ,బీజేపీ తరపున సుబ్బారావు,ఆమ్ ఆద్మీ పార్టీ తరపున సేవాకుమార్,వైఎస్సార్సీపీ తరపున పిచ్చిరెడ్డి,బీఎస్పీ తరపున వాసు, కాంగ్రెస్ తరపున బ్రహ్మయ్య పాల్గొని పలు సూచనలు అందచేశారు.

# సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 6న గుంటూరు అశోక్ నగర్ లో పాదయాత్రలు ప్రారంభం

**పాదయాత్రలు పోస్టర్ ఆవిష్కరణలో సిపిఐ గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్**




గుంటూరు ఆగస్టు 1 (మనం న్యూస్ ప్రతినిధి): సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామం, పట్టణంలో సమస్యల పరిష్కారం దిశగా 'పాదయాత్రలు' నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ నెల 6న గుంటూరు నగరం అశోక్ నగర్ లో పాదయాత్రలు ప్రారంభం కానుందని,18న భారీ బహిరంగ సభ జరగనుందని, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై జయంప్రదం చేయాలని సిపిఐ గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం గుంటూరు కొత్తపేటలో ఉన్న మల్లయ్యలింగం భవన్ నందు పాదయాత్రల మార్పు అవసరం పోస్టర్ ఆవిష్కరణ గావించారు.ఈ సందర్భంగా ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలకు ముందు నరేంద్ర మోదీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ఆనాటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం వలనే వారు ఉగ్రవాదం, తీవ్రవాదం వైపు వెళ్తున్నారని,దానిని నిర్మూలించేందుకు దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి చేయని నేపథ్యంలో పాదయాత్రలు చేపట్టడం జరుగుతుందన్నారు. మోదీ ప్రధానిగా వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా 5 లక్షల పరిశ్రమలు మూతపడ్డాయని, ఉద్యోగాలు ఇవ్వకపోక ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిన ఘనుడు మోదీ అని ధ్వజమెత్తారు.తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ధరల పెరుగుదలను నియంత్రిస్తామని చెప్పి మోసం చేశారని, రాష్ట్ర, జాతీయ సమస్యలతో పాటు స్థానిక సమస్యలపైన ప్రజలు ఆహారాలు చేస్తున్నారని, గుంటూరు పట్టణంలో అభివృద్ధి పేరుతో ఉన్న రోడ్లను తవ్వి అడ్డదిడ్డంగా రోడ్లు వేసి వదిలేశారని, దీంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు పట్టణంలో క్లాస్ పీపుల్స్ ఉన్న ప్రాంతాలలోనే అభివృద్ధి పేరుతో రోడ్లు వేస్తున్నారు తప్పితే బడుగు, బలహీన వర్గాలు నివసిస్తున్న ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆరోపించారు.గుంటూరు వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నగర కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. బిజెపి అధికారంలోకి రాకముందు రూ.60 ఉన్న లీటర్ పెట్రోల్ నేడు రూ.120, రూ.55 ఉన్న లీటర్ డీజిల్ నేడు రూ. 110, రూ.350 ఉన్న వంట గ్యాస్ నేడు వెయ్యి రూపాయలకు కొనుగోలు చేయవలసిన దుస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు నూతలపాటి చిన్న, జి. సురేష్ బాబు, దేవా నాయక్, మంగ శ్రీనివాసరావు, చల్ల మరియదాసు, జంగాల చైతన్య, బి.వెంకటేశ్వర్ రెడ్డి, నగర సమితి సభ్యులు షేక్.కాసిం వలి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటార్ల దొంగతనం కేసులను విజయవంతంగా ఛేదించిన పోలీసు బృందాన్ని,దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీని ఘనంగా సన్మానించిన పొన్నూరు ఎమ్మెల్యే



**గుంటూరు ఆగస్టు 1 (మనం న్యూస్ ప్రతినిధి )**గుంటూరు జిల్లా పరిధిలో గత రెండు నెలలుగా పొన్నూరు రూరల్,పొన్నూరు టౌన్,చేబ్రోలు,తెనాలి రూరల్, చుండూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన వ్యవసాయ నీటి మోటార్ల దొంగతనం కేసులను అత్యంత వేగంగా, సమర్థవంతంగా ఛేదించి రైతులకు న్యాయం చేసిన గుంటూరు జిల్లా పోలీసు బృందాన్ని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ తో పాటు పొన్నూరు రూరల్, పొన్నూరు టౌన్ సీఐలు,ఎస్సైలు మరియు కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన పలువురు పోలీసు అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించి శాలువాలు కప్పి సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే , జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు కలిసి రికవరీ చేసిన వ్యవసాయ నీటి మోటార్లను సంబంధిత రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ మాట్లాడుతూ,రైతుల జీవనాధారమైన వ్యవసాయ మోటార్లు వరుసగా దొంగతనానికి గురవుతుండటంతో ఈ కేసులను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, టవర్ లొకేషన్, సీసీటీఎన్ఎస్ తదితర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుంచి సుమారు రూ.15.33 లక్షల విలువైన 85 వ్యవసాయ నీటి మోటార్లను స్వాధీనం చేసుకుని రైతులకు తిరిగి అందించగలిగామని పేర్కొన్నారు.రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ కేసులను త్వరితగతిన ఛేదించి వారికి న్యాయం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కోరగా,జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తక్కువ సమయంలోనే కేసులను విజయవంతంగా ఛేదించినట్లు ఎస్పీ తెలిపారు.పోలీసుల పనితీరుకు ప్రజాప్రతినిధుల నుంచి ఇటువంటి గుర్తింపు, గౌరవం లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఎస్పీ అన్నారు.ఈ సన్మానం పోలీసు సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా నేరాల నియంత్రణ, కేసుల త్వరితగతిన ఛేదన, ప్రజలకు ఉత్తమ పోలీసు సేవలు అందించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ, వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న ఈ ప్రాంతంలో రైతుల నీటి మోటార్లు వరుసగా దొంగతనాలకు గురికావడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని తెలిపారు.ఈ విషయాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ దృష్టికి తీసుకెళ్లగా,ఆయన వెంటనే స్పందించి ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి, అత్యంత సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి తక్కువ సమయంలోనే నిందితులను అరెస్ట్ చేసి,రూ.15.33 లక్షల విలువైన 85 వ్యవసాయ నీటి మోటార్లను రికవరీ చేయడం అభినందనీయమన్నారు. రైతుల సమస్యను తమ సమస్యగా భావించి అంకితభావంతో పనిచేసిన జిల్లా ఎస్పీ తో పాటు కేసు ఛేదనలో పాల్గొన్న సీఐలు, ఎస్సైలు, సాంకేతిక బృందం మరియు పోలీసు సిబ్బంది అందరూ ప్రశంసలకు పాత్రులని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పోలీసు శాఖ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తోందని, ఇలాంటి అధికారులు, సిబ్బందిని ప్రజాప్రతినిధులుగా గౌరవించడం తమ బాధ్యత అని అన్నారు.భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ పోలీసు బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ వంటి అభివృద్ధి ప్రాజెక్టులపై రాజకీయాలు సరికావు



**▶▶ జగన్ పర్యటనలు వ్యవస్థలను దెబ్బతీసేలా ఉండకూడదు**

**▶▶ గొడ్డలివేటు రాజకీయాలు మానాలి.. అభివృద్ధిని అడ్డుకోవద్దు**

**▶▶ నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట, ఆగస్టు 1: (మనం న్యూస్ ప్రతినిధి):** భోగాపురం ఎయిర్పోర్ట్ వంటి అభివృద్ధి ప్రాజెక్టులపై రాజకీయాలు సరికాదని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ప్రతిపక్ష నేత జగన్ పర్యటనలు వ్యవస్థలను దెబ్బతీసేలాగా ఉంటున్నాయని, ఇప్పటికైనా వైసిపి గొడ్డలివేటు రాజకీయాలు మానాలని అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. 15వ వార్డు, 28వ వార్డు, 11వ వార్డు, నిమ్మతోట ప్రాంతాలతో పాటు 11వ వార్డు 039 యూనిట్ పరిధిలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ లబ్ధిదారులను పరామర్శించారు. 28వ వార్డులో స్థానిక సమస్యలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు గత రెండేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదీన ఎలాంటి ఆలస్యం లేకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులను సమాంతరంగా కొనసాగించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. వృద్ధాప్య, వికలాంగ, పూర్తిగా మంచానికే పరిమితమైన (బెడ్రిడెన్) రోగులు, పక్షవాతం బాధితులు, డయాలసిస్ చేయించుకునే కిడ్నీ రోగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యేలు, మంత్రులు ,ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని చెప్పారు. భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం రాష్ట్రానికి చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సుమారు రూ.17,700 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించడం ఆనందదాయకమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. రాజకీయ విమర్శలు ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకుని ఉండాలని, ప్రతిపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఉత్తరాంధ్ర పర్యటన సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాలపై స్పందిస్తూ,రాష్ట్ర అభివృద్ధికి భంగం కలిగించే విధంగా వ్యవహరించకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం వంటి రాష్ట్రానికి ప్రతిష్మాత్మకమైన సందర్భాల్లో రాజకీయ వివాదాలకు తావివ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు.అమరావతి రాజధాని అభివృద్ధి, సీడ్ యాక్సిస్ రోడ్ నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి, రాష్ట్రవ్యాప్తంగా రహదారి మౌలిక వసతుల విస్తరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. జూలై 27 నుంచి ప్రారంభమైన 'రెండేళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జీలు, వార్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,బూత్ ఇన్చార్జీలు, డీలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,జనసేన, బీజేపీ నాయకులు ,సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 22వ డివిజన్ శ్రీనివాసరావు పేటలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం



**▶▶ సంక్షేమ విజయాలు**

**కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు పశ్చిమ ఆగస్టు 1 (మనం న్యూస్ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయడమే లక్ష్యంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్ శ్రీనివాసరావు పేటలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ,అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి పనులపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వం అందించిన ఫలితాలను నేరుగా తెలియజేయా లనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరిగాయని, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందన్నారు.అదే సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా,ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల్లో ఎలాంటి అసంతృప్తికి తావులేకుండా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. సమాజంలో ఇప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించే విధ్వంసకర శక్తులు ఉన్నాయని, అందుకే ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు నేరుగా వివరించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి బూత్,ప్రతి గడపకు చేరుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నామని తెలిపారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు రాజకీయాల్లో విమర్శలు వాస్తవాలు, ప్రజా సమస్యలు,ప్రభుత్వ విధానాల ఆధారంగా ఉండాలని, వ్యక్తిత్వ హననానికి పాల్పడేలా ఏఐ సాంకేతికతను ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ పై ఏఐ సాంకేతికతతో అంబటి రాంబాబు రూపొందించిన వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తీవ్రంగా ఖండనీయమన్నారు. ప్రజలకు సేవ చేస్తూ కేంద్రం నుంచి వందల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి గుంటూరు పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ ప్రజాదరణను చూసి ఓర్వలేకే ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు .రాజకీయాల్లో ఉద్యమాలు,, దర్నాలు, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయకుండా ఏఐతో తప్పుడు వీడియోలు సృష్టించి వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీయడం అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రజాస్వామ్య ంలో రాజకీయాలు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునేలా ఉండాలి గానీ, చౌకబారు రాజకీయాలు, అసత్య ప్రచారం, వ్యక్తిగత దూషణలు, కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేయడం సరైంది కాదన్నారు. అభివృద్ధిని రాజకీయంగా ఎదుర్కోలేక ఏఐ ఆధారిత దుష్ప్రచారాలను ఆశ్రయించడం వైసీపీ నాయకుల దివాళాకోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికైనా అంబటి రాంబాబు హుందాగా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని, వాస్తవాలతో ప్రజల ముందుకు రావాలని సూచించారు. ఏఐ ఆధారిత తప్పుడు ప్రచారం వెనుక ఉన్న బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనకు ప్రజలు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సాధికార సమితి సభ్యులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెన్షన్ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు



**▶▶ సంక్షేమ పాలనకు నిదర్శనం**

**▶▶ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు పశ్చిమ ఆగస్టు 1 (మనం న్యూస్ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ లో పెన్షన్ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు, సంక్షేమ పాలనకు నిదర్శనమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్ శ్రీనివాసరావుపేట 9వ లైన్లోని సాయితేజ అపార్ట్మెంట్ నుంచి నిర్వహించిన ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వయంగా పాల్గొని, లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా ఇంటి వద్దకే పెన్షన్ అందించే విధానాన్ని కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. సమాజంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. పెన్షన్ పథకం వృద్ధులు,దివ్యాంగులు, వితంతువుల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు నేరుగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 106 వ వర్ధంతి కార్యక్రమం



**నందిగామ,ఆగష్టు1(మనం న్యూస్)**: నందిగామ శాఖ గ్రంథాలయం నందు స్వాతంత్ర సమరయోధుడు, లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 106 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది, బాలగంగాధర్ తిలక్ చిత్రపటానికి గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు పూలమాలవేసి నివాళులు అర్పించారు. రామచంద్రుడు మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ తండ్రి గంగాధర రామచంద్ర తిలక్, తల్లి పార్వతి బాయ్ తిలక్ రత్నగిరి జిల్లాలో, ముంబై దగ్గర, మహారాష్ట్రలో 23 జూలై 1856 లో జన్మించారని, 1 ఆగస్టు 1920 లో ముంబైలో అనారోగ్యం చే బాలగంగాధర్ తిలక్ మరణించినారని,తిలక్ తండ్రి సంస్కృతం మాస్టర్ గా పని చేశారని, బాలగంగాధర్ తిలక్ సంస్కృతం, న్యాయ శాస్త్రం, గణిత శాస్త్రం చదివారని, విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తేనే నమ్మిన వ్యక్తి, 1857 సిపాయిలు తిరుగుబాటు బ్రిటిష్ వారు అణచివేసిన తర్వాత, దేశవ్యాప్తంగా స్వాతంత్ర ఉద్యమానికి పూరి కొలిపిన వ్యక్తులలో బాలగంగాధర్ తిలక్ ముఖ్యుడు అని, స్వాతంత్ర్యం నా జన్మకు హక్కుని సాటిన వ్యక్తి తిలక్, స్వాతంత్ర సమరయోధులు లాల్, పాల్,బాల్,గా పేరు గాంచిన వారిలో బాల్ గా స్వాతంత్ర ఉద్యమం కాలంలో ప్రజలు తిలక్ పిలుచుకునేవారు. స్వాతంత్ర ఉద్యమంలో అనేకసార్లు బ్రిటిష్ వారితో పోరాడి అనేకసార్లు జైలు శిక్ష తిలక్ అనుభవించినారు అని అల్లూరి రామచంద్రుడు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు సి.హెచ్. బాలరాజు,గోపాలకృష్ణ, కనగాల అనిల్, బాణావతు డోల నాయక్, బాలకోటయ్య, విద్యార్థులు పాల్గొని బాలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులు అర్పించినారు.

# వాహనాలతో కళకళాడుతున్న ప్లైఓవర్లు, వీది దీపాలు లేక వెలవెల పోతున్నాయి.

**▶▶ ఎన్ హెచ్-65 పరిటాల నుంచి కంచికచర్ల వరకు ప్లైఓవర్ పై వీధి దీపాలు పనిచేయక ప్రమాదాలు పెరుగుతున్నాయి, వెంటనే లైటింగ్ సరిచేయాలి ల్. సిపిఎం నాయకులు.**



నందిగామ,ఆగష్టు1(మనం న్యూస్): ఎన్ హెచ్-65 పరిటాల నుంచి కంచికచర్ల వరకు ప్లైఓవర్ పై వీధి దీపాలు పనిచేయక ప్రమాదాలు పెరుగుతున్నాయి. వెంటనే లైటింగ్ సరిచేయాలి అని సిపిఎం నాయకులు నందిగామ ఆర్డిఓకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం మండలనాయకులు గోపాల్,గోపినాయక్ మాట్లాడుతూ ఎన్ హెచ్-65 పరిటాల జంక్షన్ నుంచి కంచికచర్ల పట్టణం వరకు ఉన్న ప్లైఓవర్/ఎలివేటెడ్ రోడ్డు పై గత 5నెలలుగా ప్లైఓవర్ దీపాలు పూర్తిగా పనిచేయడం లేదు.ఇది రోడ్డు ప్రమాదాలకు, దొంగతనాలకు కారణమవుతోంది. ప్రమాదాల స్పాట్ రాత్రి 7 గంటల తర్వాత ప్లైఓవర్ మొత్తం చీకటిమయం అయిపోయింది. మలుపులు కనిపించక లారీలు,బైక్లు,కార్లు తరచుగా ఢీకొంటున్నాయి.గత 6 నెలల్లో 15+ ప్రమాదాలు,3మంది మృతి చెందారు.విద్యార్థులు కార్మికులు ఇబ్బంది విజయవాడ, నందిగామ వెళ్లే కాలేజీ స్టూడెంట్లు,ఫ్యాక్టరీ షిఫ్ట్ కార్మికులు రాత్రి ప్రయాణం భయంతో చేస్తున్నారు. పరిటాల-కంచికచర్ల కనెక్టివిటీ ఇది విజయవాడ- హైదరాబాద్ హైవే మీద ఉన్నది.రోజుకు 50,000 వాహనాలు పైగా వెళ్తాయి.అంత ముఖ్యమైన రోడ్డు పై లైట్లు లేకపోవడం ప్రయాణకులకు ఇబ్బందిగా ఉంది. తక్షణం ప్లైఓవర్ పై ఉన్న అన్ని ఎల్ఈడి లైట్లు రిపేర్ చేసి వెలిగించాలి. రాత్రిపూట మొబైల్ లైట్ వెహికల్ పెట్టాలి. శాశ్వతం: ఎంహెచ్ఏఐ ద్వారా లైటింగ్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ ఇచ్చి, నెలకోసారి చెక్ చేయించాలి. సోలార్ ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేస్తే కరెంటు బిల్లు సమస్య ఉండదు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దు. లైట్లు వేయకపోతే సిఐటియు ఆధ్వర్యంలోకార్మికులు,ప్రజలతో కలిసి ప్లైఓవర్ పై రాస్తారోకో చేస్తాం. ప్రమాదంలో చనిపోయిన ప్రతి కుటుంబానికి పరిహారం ఎంహెచ్ఏఐ చెల్లించాలి కావున, మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి పరిటాల నుంచి కంచికచర్ల వరకు ప్లైఓవర్ పై లైటింగ్ సరిచేయించి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్.జాన్ సైదా,ఉదయ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్, ఆగస్టు 1:(మనం న్యూస్)**: శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఆరు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాతలు జమలాపురం వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ, చీదెళ్ల వెంకటరమణ (హైకోర్టు న్యాయవాది) సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

- తొలి ఆరు నెలలు తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారం
- నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు
- నరసరావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమాలు



**నరసరావుపేట, ఆగస్టు 1: (మనం న్యూస్ ప్రతినిధి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు-2026 సందర్భంగా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని శనివారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు.కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పల్నాడు జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ చుక్కా రత్న మన్మోహన్, కమిటీ సభ్యులు డాక్టర్ భారతి, డాక్టర్ సుబ్బమ్మ, డాక్టర్ మల్లికార్జున, పల్నాడు జిల్లా మహిళా,శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) నాగమల్లేశ్వరి,ఆసుపత్రి సూపరింటెండెం ట్ డాక్టర్ సతీష్, వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమారు 100 మంది గర్భిణులు, బాలింతలతో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. శిశువు జన్మించిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం,తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించడం, ముర్రుపాల ప్రాముఖ్యత, తల్లిపాల ద్వారా శిశువుకు లభించే పోషకాలు, రోగనిరోధక శక్తి, ఆరోగ్య ప్రయోజనాలపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి-బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని చెప్పారు. తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అవే శిశువుకు సంపూర్ణ ఆహారమని పేర్కొన్నారు. తల్లిపాలు జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు అనేక వ్యాధుల నుంచి శిశువును రక్షిస్తాయని అన్నారు.ప్రతి జీవి తన సంతానానికి పాలు అందించడం ప్రకృతి ధర్మమని, తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని తెలిపారు.ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్యసేవలతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి నెల 9వ తేదీన సుబ్రాయ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.వేసవిలో చిన్నారులకు వడదెబ్బ తగలకుండా ఆసుపత్రిలో శీతలీకరణ సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు,భద్రతా సిబ్బంది సేవలను ఎమ్మెల్యే అభినందించారు.మెరుగైన సేవలు అందించే వైద్యులకు ప్రోత్సాహకంగా అవార్డులు, రివార్డులు అందజేస్తామని ప్రకటించారు.ప్రభుత్వ ఆసుపత్రిని సొంత ఆసుపత్రిలా భావించి ప్రతి వైద్యుడు సేవలు అందించాలని సూచించారు. అదే సందర్భంగా పల్నాడు జిల్లా మహిళా,శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) నాగమల్లేశ్వరి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం, ఆరోగ్యానికి పునాది అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు సహజమైన తొలి టీకాలా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంచుతాయని చెప్పారు. శిశువుకు అవసరమైన నీరు, ప్రోటీన్లు,విటమిన్లు,కొవ్వులు సమతుల్యంగా తల్లిపాలలోనే లభిస్తాయని వివరించారు. ప్రతి తల్లి తన బిడ్డకు ముర్రుపాలు,అనంతరం తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ సందేశాన్ని గ్రామీణ స్థాయిలో ప్రతి కుటుంబానికి చేర్చేందుకు అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు,సీడీపీఓలు విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు .ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వారం రోజుల పాటు గర్భిణులు,బాలింతలకు ఆరోగ్య విద్య, పోషకాహారం, శిశు సంరక్షణ, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైద్యశాల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖ డాక్టర్లు పాల్గొన్నారు.

# యు.ఎల్.సి ఆర్జీలపై అభ్యంతరాలు స్వీకరణకు నేడు ఆఖరు తేదీ



**గుంటూరు, ఆగస్టు 1 : (మనంప్రతినిధి):** సీలింగ్ భూములు క్రమబద్ధీకరణ ఆర్జీలపై అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 2వ తేదీ లోగా లిఖిత పూర్వకంగా సమర్పించాలని అర్బన్ ల్యాండ్ సీలింగ్ అధికృత అధికారి జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ కోరారు.ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణ భూ పరిమితుల చట్టము,1970 ప్రకారము ప్రభుత్వ పరిధిలోకి వచ్చిన సీలింగ్ భూములు, మిగులు భూములు క్రమబద్ధీకరణ చేసుకొనుటకు ప్రభుత్వము జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.సీలింగ్ భూములు క్రమబద్ధీకరణ చేసుకొనే అర్జీదారులు వారి ఆధీనములో వున్న సీలింగ్ భూములను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. దాఖలు చేసిన ఆర్జీలను విచారణ చేసి జిల్లా కలెక్టరు మరియు చైర్మన్,జిల్లా స్థాయి పరిశీలనా కమిటీ,అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఆమోదముతో ప్రధాన కమీషనరు, భూ పరిపాలన వారికి పంపడం జరుగుతుందన్నారు.170 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారని చెప్పారు. అర్జీదారులు దాఖలు చేసిన ఆర్జీల వివరాలను ప్రజల పరిశీలనార్ధము జిల్లా అధికారిక వెబ్ సైట్ ఠఠఠ.జ్ఞ్టఙ.్చఞ.జౌఠి.జీ లో పొందుపరచడం జరిగిందన్నారు.అర్జీదారులు దాఖలు చేసిన ఆర్జీల విషయమై ఎవరికైనా ఏదేని అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టరు మరియు అధీకృత అధికారి,అర్బన్ ల్యాండ్ సీలింగ్ కార్యాలయంలో ఆదివారం, ఆగస్టు 2వ తేదీ లోగా లిఖిత పూర్వకంగా సమర్పించాలని కోరారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో అవ్వాతాతల జీవితాల్లో భరోసా

- పేదల గడపకు సంక్షేమం.. ఇంటి పెద్ద కొడుకులా చంద్రబాబు నాయుడు
- 11వ వార్డులో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ,ఆగష్టు1(మనం న్యూస్):** పేదల సంక్షేమమే ధ్యేయంగా, అవ్వాతాతలకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నందిగామ పట్టణం 11వ వార్డులో శనివారం ఉత్సాహంగా




జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి వృద్ధులను ఆప్యాయంగా పలకరించి పెన్షన్లు అందజేశారు. టీటీడీ కల్యాణ మండపం సమీపంలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. పెన్షన్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం వారి కుటుంబాలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అవ్వాతాతలతో ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంధకారంగా ఉన్న సమయంలోనూ పేదల కష్టాలను అర్థం చేసుకుని, ఇంటి పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవ్వాతాతలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతి నెలా మొదటి తేదీనే పెన్షన్ అందిస్తూ పేదల కుటుంబాల్లో



ఆర్థిక భరోసా నింపుతున్నారని తెలిపారు. ఒకటో తేదీ సెలవు రోజైతే అంతకుముందు రోజే పెన్షన్ అందించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.పేదల సంక్షేమం కోసం మాటల్లో కాకుండా చేతల్లో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం.. ప్రతి అవ్వాతాత గడపకు భరోసాను చేర్చే ప్రభుత్వమని తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు, స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ అలుమ్ని మీట్-2026 ఎఎల్ బి ఆర్సీఈ

**మైలవరం ఆగష్టు 01 మనం న్యూస్:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ( ఎల్ బి ఆర్ సీ ఈ ) అలుమ్ని అసోసియేషన్ (ఏ ఏ ఎల్ బి ఆర్ సి ఈ ) ఆధ్వర్యంలో 'ఎల్ బీ ఆర్ సీ ఈ ఆన్లైన్ అలుమ్ని మీట్ - 2026' ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో ప్రపంచంలోని వివిధ దేశాల నుండి 120 మంది అలుమ్నీ సభ్యులు (పూర్వ విద్యార్థులు) పాల్గొని తమ మాతృ సంస్థతో అనుబంధా న్ని మరింత బలోపేతం చేసుకున్నారు. కార్యక్రమాని కి కళాశాల ఛైర్మన్ లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, ఛైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి, ప్రెసిడెంట్ జి. శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్ రెడ్డి పాల్గొని అలుమ్నీలను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల అభివృద్ధిలో అలుమ్నీల పాత్ర ఎంతో కీలకమని వారు పేర్కొంటూ, భవిష్యత్తులో విద్యార్థులకు మార్గదర్శకత్వం, ఇంటర్న్ షిప్లు, ప్లేస్మెంట్లు, పరిశ్రమ - విద్యాసంస్థల అనుసంధానంలో మరింత సహకరించాలని కోరారు. అలుమ్నీలు తమ విద్యా జీవితం నుండి వృత్తి జీవితానికి చేరుకున్న ప్రయాణాన్ని, విజయా అనుభవాలను పంచుకొని విద్యార్థులకు ప్రేరణ నిచ్చారు. అలాగే కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ బి ఆర్ సి ఈ ఆలూమని వెబ్ పోర్టల్ మరియు అలుమ్ని అసోసియేషన్ చేపడుతు న్న కార్యక్రమా లపై సమగ్ర వివరాలను అలుమ్నీ కోఆర్డినేటర్ టి. అనిల్ రాజు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అలుమ్నీల ను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఈ పోర్టల్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అలుమ్నీ లతో పరస్పర చర్చలు, సూచనలు, భవిష్యత్ కార్యాచరణపై అభిప్రాయా ల మార్పిడి జరిగింది. కార్యక్రమం



విజయవంతం కావడానికి సహకరించిన యాజమాన్యం, అధ్యాపకు లు, విభాగాల అలుమ్నీ కోఆర్డినేటర్లు, విద్యార్థి వాలంటీర్లు మరియు సాంకేతిక బృందానికి అలుమ్నీ కోఆర్డినేటర్ కృతజ్ఞతలు తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎల్ బీ ఆర్ సీ ఈ అలుమ్నీ (పూర్వ విద్యార్థులు)లను ఒకే కుటుంబంగా ఏకం చేయడం' అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఆన్లైన్ అలుమ్ని మీట్ విజయవంతంగా ముగిసింది.

# రాష్ట్రంలోనే తొలి ఉచిత 2డీ ఎకో స్కానింగ్ కేంద్రం ప్రారంభం




**విజయవాడ, పశ్చిమ ఆగస్టు 1 (మనం న్యూస్)** గర్భిణీలు, గర్భస్థ శిశువుల ఆరోగ్య సంరక్షణకు తోడ్పడేలా రాష్ట్రంలోనే తొలి ఉచిత 2డీ ఎకో స్కానింగ్ కేంద్రాన్ని విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) శనివారం ప్రారంభించారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా పశ్చిమ నియోజకవర్గంలోని సుమారు 550 మంది గర్భిణీలకు అత్యాధునిక గుండె పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.గర్భధారణ సమయంలో తల్లి, గర్భస్థ శిశువులో తలెత్తే గుండె సంబంధిత లోపాలను ముందుగానే గుర్తించడం ద్వారా మాతా-శిశు మరణాలను తగ్గించవచ్చని ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రారంభ రోజునే ఈ సేవలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. తల్లి, బిడ్డ ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాదని, ప్రజారోగ్య రంగంలో పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు.విద్య, వైద్యం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యతలేనని, ప్రభుత్వానికి తోడుగా సేవా సంస్థలు కూడా ముందుకు రావాలని సూచించారు. ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమాన సేవలు అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందని పేర్కొన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ప్రతి గర్భిణీ ఈ ఉచిత సేవలను వినియోగించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రభుత్వాసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉండే 2డీ ఎకో స్కానింగ్ సేవలను ఉచితంగా ప్రజలకు అందించడం అభినందనీయమన్నారు. గర్భస్థ శిశువులో లోపాలను ముందుగానే గుర్తించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ నమూనాను జిల్లాలోని ఇతర నియోజకవర్గాలు, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేలా సుజనా ఫౌండేషన్ సహకరించాలని కోరారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు అర్హులైన గర్భిణీలను గుర్తించి ఈ సేవలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్దా వెంకన్న మాట్లాడుతూ, ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గర్భిణీలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ప్రజారోగ్య రంగంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో శ్రావణ్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పింఛన్ లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ పంపిణీ



విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎ. రవీంద్రరావు

విజయవాడ, ఆగస్టు.1,(మనం న్యూస్)ః విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎ. రవీంద్రరావు శనివారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన ప్రతి పింఛన్ లబ్ధిదారునికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పింఛన్ అందేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్కిల్-3 పరిధిలోని సత్యం గారి హోటల్ ప్రాంతంలో జరుగుతున్న పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అక్కడ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ప్రతినెలా పింఛన్ సకాలంలో అందుతున్నదా, ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నారా, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆధార్ ధృవీకరణ, ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) ద్వారా పింఛన్ పంపిణీ ప్రక్రియను పరిశీలించి, పారదర్శకంగా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వన్టౌన్ పరిధిలోని పంజా సెంటర్లో జరుగుతున్న పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి, ప్రతి అర్హుడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా చేరేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇంటి వద్దకే సేవలు అందించాలని తెలిపారు. తదుపరి వన్టౌన్ రాధం సెంటర్ లో పారిశుద్ధ్య కార్యకలాపాలను పరిశీలించారు. ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో చెత్త ఎక్కడా పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, డ్రైన్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణకు పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నగరంలో ప్రతి ప్రాంతంలో నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం గాంధీ మహిళా కళాశాల సమీపంలోని అన్నా క్యాంటీన్ను సందర్శించి అక్కడ అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ, తాగునీటి సౌకర్యాలు, లబ్ధిదారులకు అందుతున్న సేవలను పరిశీలించారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన, వేడి భోజనం నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ ఎన్. శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న లంక లితీష్



మైలవరం ఆగష్టు 01 మనం న్యూస్ః స్థానిక పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో స్థానిక నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జల్లి కృష్ణ, పరికల సాంబయ్య, షహన బేగం, నూతక్కి సతీష్, తోవంండ్రు తాతారావు, సగ్గుర్తి బాబురావు, బుద్దే యోహాన, బుద్దే మహిమ రాజు మరియు బూత్ కన్వీనర్స్ తోవంండ్రు ఎలీజా, వంగూరు రాజశేఖర్, మరియు కోడిరెక్కల రాజేంద్రప్రసాద్, వాడపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగురాలికి పెన్షన్ మంజూరు చేసి అందజేసిన ఎమ్మెల్యే



విజయవాడ, తూర్పు ఆగస్టు 1 (మనం న్యూస్)ః విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్లో శనివారం నిర్వహించిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పూర్తి వికలాంగురాలైన కిలారి పద్మావతికి పెన్షన్ మంజూరు చేసి అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్లో పద్మావతి తల్లి సమస్యను వివరించగా, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పెన్షన్ మంజూరు చేయించారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అర్హుల పెన్షన్లను గుర్తించి మంజూరు చేస్తున్నామని చెప్పారు.ప్రజాదర్బార్ ద్వారా పలు దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభించిందని, సూపర్ స్ట్రక్చర్ పన్నులు, కొండ ప్రాంతాల రిజిస్ట్రేషన్ వంటి సమస్యలను కూడా పరిష్కరించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్లు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఏపీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారూఖ్ షుబ్లీ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవాడ అభివృద్ధికి రైల్వే ప్రాజెక్టులే కీలకం: ఎంపీ చిన్ని



విజయవాడ, ఆగస్టు 1 (మనం న్యూస్)ః విజయవాడ నగర అభివృద్ధిలో రైల్వే కీలక పాత్ర పోషిస్తుందని, నగరానికి అవసరమైన రైల్వే ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. సౌత్ కోస్టల్ రైల్వే జోన్ జనరల్ మేనేజర్ మాథుర్ను శనివారం కలిసి విజయవాడతో పాటు పరిసర ప్రాంతాలకు సంబంధించిన పలు కీలక రైల్వే అంశాలపై చర్చించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన ఎంపీ, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఎనిమిది రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్వోబీలు) నిర్మాణం అవసరమని జీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ముఖ్యంగా ఎర్రకట్ట వంతెన, గుణదల ఎల్సీ-8 వద్ద ఆర్వోబీల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు .విజయవాడ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులకు టెండర్లు పిలిచినా స్పందన రాకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వేగవంతానికి కేంద్ర రైల్వే శాఖతో చర్చిస్తామని, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద విజయవాడ స్టేషన్ను మరింత అభివృద్ధి చేయాలని కేంద్రాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ-బెంగళూరు (గుత్తి మీదుగా) కొత్త రైలు సేవ ప్రారంభించాలని, కొండపల్లి రైల్వే స్టేషన్ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ప్రధాన రైల్వే స్టేషన్లలో విజయవాడ ఒకటని, దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించే కీలక కేంద్రంగా ఇది నిలిచిందన్నారు. నగరానికి అవసరమైన ప్రతి రైల్వే ప్రాజెక్టును కేంద్రంతో సమన్వయం చేస్తూ అమలు చేయించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.

# డోర్ టు డోర్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

గద్దె రామమోహన్

విజయవాడ, తూర్పు ఆగస్టు 1 (మనం న్యూస్)ః తెలుగుదేశం పార్టీ చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ బూత్ కన్వీనర్లకు సూచించారు. కార్యక్రమాన్ని రికార్డు సమయంలో పూర్తి చేసిన 2వ డివిజన్ 14వ బూత్ కన్వీనర్ నాగుల్ మీరాను శనివారం శాలువాతో సత్కరించి రూ.5 వేల నగదు బహుమతి అందజేశారు.నాగుల్ మీరా తన పరిధిలోని 163 ఇళ్లలో 584 మంది ఓటర్లను కేవలం ఐదు రోజుల్లో కలిసి పార్టీ కరపత్రాలను పంపిణీ చేసి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఆయన పనితీరును ఇతర బూత్ కన్వీనర్లు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను చేరవేసేలా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని గద్దె రామమోహన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దాసరి గాబ్రియెల్, సుగసాని కృష్ణప్రసాద్, సుగసాని రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# డాగురే సురక్షాయోజన పథకంకు అపూర్వ ఆదరణ

మొదటి రోజు ఫోటో ట్రేడ్ షో విజయవంతం



విజయవాడ-హనుమాన్ జంక్షన్: ఆగస్టు 01 ( మనం న్యూస్ )ః విజయవాడ కానూరు మన కళ్యాణ వేదిక లో జరుగుతున్న మూడు రోజుల పాటు జరగనున్న ఫోటో ట్రేడ్ షో శనివారం ఉదయం అట్టహాసంగా పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వివిధ కంపెనీలకు చెందిన ఫోటోగ్రఫీ రంగానికి చెందిన 50కి పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ఫోటో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సీనియర్ ఫోటో గ్రాఫర్లకు,నాయకులను ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అనుబంధంగా ఫోటో గ్రాఫర్లకు ఆర్థిక బరోసా కల్పించేందుకు డాగురే ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫోటో కుటుంబాల సంక్షేమం కోసం డాగురే సురక్షా యోజన పథకాన్ని ప్రవేశ పెట్టి ప్రారంభించారు. దీనిలో ఫోటో కుటుంబ సభ్యులు నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలోఆంధ్ర ప్రదేశ్ ఫోటో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఎన్ వి వి ఎస్ ప్రసాద్, వైస్ చైర్మన్ ఆర్ వి అప్పారావు,ప్రెసిడెంట్ పోసిన వీరేంద్ర కుమార్, కార్యదర్శి మద్దాల శేఖర్ , గౌరవాధ్యక్షులు మధు,చెక్కా రాంబాబు , గోపికృష్ణ రెడ్డి,తాడి రంగారావు, గంటా శ్రీనివాస్,పద్మప్రియ చంద్రా రెడ్డి, మరీదు హరిబాబు, అభిమన్యు, కోసూరి మాధవరావు ,ఉరా శ్యామ్,సంకురి బుజ్జి, బి.కోటేశ్వరరావు,మడపల్లి రవి, నెల్లూరు శ్రీధర్ భరత్ కుమార్ ,బి.ప్రభాకర్, అనిల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు . మొదటిరోజు ఫోటో ట్రేడ్ షో కు విశేషంగా ఫోటోగ్రాఫర్లు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన బుద్ధా వెంకన్న



విజయవాడ, పశ్చిమ ఆగస్టు 1( మనం న్యూస్): విజయవాడ పశ్చిమ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ఇటీవల నియమితులైన టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న శనివారం పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)ని మర్యాదపూర్వకంగా కలిశారు. తాడిగడపలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి బుద్ధా వెంకన్నకు అభినందనలు తెలిపారు. పశ్చిమ టీడీపీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టడం పట్ల శుభాకాంక్షలు తెలియజేస్తూ, కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమన్వయంగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆకాంక్షించారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన వెంకట్రావు



**తాడేపల్లి, ఆగస్ట్ 1, మనం న్యూస్:** ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి మహానాడు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ చొరవతో,దివీస్ లాబొరేటరీస్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును శనివారం టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ప్రారంభించారు. ఈసందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మహానాడు ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించేంద ుకు మంత్రి నారా లోకేష్ దివీస్ లాబోరేటోరీస్ వారి సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించారని,ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించే నాయకత్వం మంత్రి నారా లోకేష్ దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దానబోయిన సుందరరావు యాదవ్, ఇట్టా పెంచలయ్య, అద్దంకి మురళి,జి. నాగేశ్వరరావు, కొర్రపాటి విజయ్ కుమార్, తాడిబోయిన భాస్కర్, అన్నెం కుసుమ, డి.వెంకటేశ్వర రావు,కె. హనుమయ్య,మోషా రాజు,దుర్గారావు,శివ,దొనకొండయ్య,లక్ష్మి నారాయణ, చింకా శ్రీను, తాడిబోయిన గోపి,షేక్ పర్వన్, గంగాధర్,షేక్ పకీర్, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## సుజ్ఞత జన్మదినం సందర్భంగా ఆశాజ్యోతి లో విందు భోజనం ఏర్పాటు చేసిన అల్లాడశెట్టి



**హనుమాన్ జంక్షన్: ఆగస్ట్ 01 ( మనం న్యూస్ ):** సాయినాథ్ హోటల్ అధినేత,జనసేన పార్టీ నాయకులు అల్లాడశెట్టి నాగేశ్వరరావు కుమార్తె అల్లాడశెట్టి సుజ్ఞత జన్మదినోత్సవం శనివారం హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి దివ్యాంగుల సమక్షంలో వైభవంగా జరిగింది. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం వారందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి నిర్వాహకులు మరీదు వెంకటస్వామి, మరీదు మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

## పామర్రు నియోజకవర్గంలో 1,0709ఓట్లు తగ్గాయ్



**పామర్రు ఆగస్టు 01(మనం న్యూస్ ):** ఏపీలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహణలో భాగంగా పామర్రు నియోజకవర్గంలో నిర్వహించిన సమగ్ర ఓటర్ల సవరణ ముసాయిదా జాబితా తర్వాత 10,709 ఓట్లు తగ్గినట్లు ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం నియోజకవర్గ ఎన్నికల ఎలక్ట్రోల్ అధికారి ఎస్ నీలకంఠేశ్వర్ రెడ్డి వెల్లడించారు.గతంలో 1.83,444గా ఉన్న ఓటర్లలో 1.72.735 మందే ఫారాలు సమర్పించారు. ఫారాలు సబ్మిట్ కాని వాటిలో 6401మంది మృతులు, కాగా వలసలు/గైర్హాజరు, 438 మందితో పాటు ఇతర ఓట్లు2869+3 ట్రాన్స్ జెండర్ మంది ఉన్నాయి. ప్రస్తుత నియోజకవర్గం లో 1.72,735 మందిలో మహిళలు,89177... మంది పురుష83555.ఓటర్లు ఉన్నారు. ఓటరు ముసాయిగా జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిర్ణత సమయంలో సంబంధిత బిఎల్ఓ లను సంప్రదించి సరి చేయించుకోవచ్చు అని చెప్పారు

# పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా

- **అర్హుల ఇంటికే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు**
- **జిల్లాలో 2,24,793 మంది లబ్ధిదారులకు రూ. 98.12 కోట్లు**
- **పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్రావు**



**విజయవాడ, ఆగస్టు,01,(మనం ప్రతినిధి)** :స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు అనుగుణంగా పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ఫలాలను అర్హుల ఇంటివద్దకే అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్రావు అన్నారు.శనివారం ఆటోనగర్ సమీపంలోని జేడీ నగర్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్రావు పాల్గొన్నారు. లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకం అమల్లో అత్యంత పారదర్శకత, జవాబు దారీతనానికి ప్రాధాన్య మిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,24,793 మంది లబ్ధిదారులకు రూ. 98.12 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, ఇతర లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఇంటిదగ్గరే పెన్షన్లు అందిస్తున్నట్లు వివరించారు. పంపిణీ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- **రూ.98 లక్షలతో ఆధునీకరించిన జిల్లా పరిషత్ సమావేశ మందిరం ప్రారంభం**



**మచిలీపట్నం, ఆగస్టు 1: (మనం న్యూస్):** ఉమ్మడి కృష్ణాజిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని సత్వర పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆమె అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఎం. నవీన్, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, జిల్లా పరిషత్ సీఈఓ డాక్టర్ జె. అరుణతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు జిల్లా పరిషత్ నిధులతో రూ.98 లక్షల వ్యయంతో ఆధునీకరించిన సమావేశ మందిరం, చైర్పర్సన్, సీఈఓ చాంబర్లను ప్రారంభించారు. మహిళా ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళా సాధికారత భవనంలో క్రెచ్, మహిళా విశ్రాంతి గదిని కూడా ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో చైర్పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ 1962లో నిర్మించిన చారిత్రక ప్రాధాన్యత కలిగిన జిల్లా పరిషత్ సమావేశ మందిరాన్ని ఆధునిక సదుపాయాలతో పునరుద్ధరించడం సంతోషకర మన్నారు. జిల్లా పరిషత్ అభివృద్ధికి సహకరించిన అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు, పనుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. జిల్లా పరిషత్ ఆస్తులను పరిరక్షిస్తూ ఆదాయ వృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అవనిగడ్డ, మచిలీపట్నం షాపింగ్ కాంప్లెక్సులు, కన్వెన్షన్ హాల్ ద్వారా గణనీయమైన ఆదాయం సమకూరుతోందని, జిల్లా పరిషత్ స్థలాల్లో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. వాకింగ్ ట్రాక్, విస్తృత స్థాయిలో మొక్కల పెంపకం, ఉద్యానవనాల అభివృద్ధి ద్వారా జిల్లా పరిషత్ ప్రాంగణాన్ని మరింత ప్రజోపయోగంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. సమావేశంలో వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, గృహ నిర్మాణాలు, తల్లికి వందనం పథకం అమలు, ఎరువుల సరఫరా తదితర అంశాలపై సభ్యులు సమస్యలను ప్రస్తావించారు. తీర ప్రాంత మండలాలకు సాగునీరు, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ, ఉపాధ్యాయుల నియామకం, రహదారులు, వంతెనల అప్రోచ్ రోడ్లు, ప్రభుత్వ వైద్యశాల భవనాలు, పాఠశాలల్లో మౌలిక వసతులు, ఎరువుల సరఫరా వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సభలో స్పందించిన ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఎం. నవీన్, సభ్యులు ప్రస్తావించిన ప్రతి సమస్యను సంబంధిత శాఖలు ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై విస్తృత అవగాహన కల్పించాలని, తల్లికి వందనం పథకం కింద నగదు అందని అర్హుల సమస్యలను ప్రత్యేక హెల్ప్డెస్క్ల ద్వారా పరిష్కరించాలని సూచించారు. జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.



# సప్తసింధు 2026... సృజనాత్మక సంగమం

**సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్పం.. ఒకే వేదికపైకి**
**వారసత్వ పరిరక్షణలో యువతదే కీలక పాత్ర**
**ఆధునిక ఆవిష్కరణలతో అనుసంధానిస్తూ ముందడుగు వేయాలి**
**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**(విజయవాడ, మనం బ్యూరో)ః** భారతీయ సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్ప సంపద పరిరక్షణతో పాటు వాటిని భావితరాలకు చేరవేయడంలో యువతదే కీలక పాత్ర అని.. ఇందుకు దేశ చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ఆధునిక ఆవిష్కరణలతో అనుసంధానిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఏఈ ఫౌండేషన్.. , స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ), విశ్వ బంధు ట్రస్ట్, ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆరట్స్ (ఐజీఎన్సీఏ) సంయుక్త భాగస్వామ్యంతో శనివారం విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్పీఏ)లో సప్త సింధు-2026: అమరావతి ఎడిషన్ ప్రారంభమైంది. సప్త నదుల విశిష్టత స్ఫూర్తితో దేశంలోని వివిధ ప్రాంతాల విద్యార్థులు, అధ్యాపకులు, వాస్తుశిల్పులు, కళాకారులు, పరిశోధకులు, సాంస్కృతిక రంగ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి నవ ఆలోచనల మేధోమథనం, సృజనాత్మకత, వారసత్వ పరిరక్షణకు ప్రోత్సాహం ఇవ్వడం లక్ష్యంగా ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు జరగనుంది. యువత సృజనాత్మకతను ప్రోత్సహించే ప్రత్యేక కార్యక్రమాలు, టెంపుల్ ఆర్కిటెక్చర్ పోటీలకు ఇది వేదికగా నిలిచింది. ఏఈ ఫౌండేషన్ డైరెక్టర్ సంగీత మిశ్రా, ఎస్పీఏ (విజయవాడ) డైరెక్టర్ డా. రమేష్ శ్రీకొండ, విశ్వబంధు ట్రస్ట్ ఫౌండర్ యమునా పాఠక్, ఐజీఎన్సీఏ రీజనల్ సెంటర్ - తిరుపతి రీజనల్ డైరెక్టర్ డా. కేటీవీ రాఘవన్ తదితరుల భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమం యువత సృజనకు కొత్త ఊపు తెచ్చింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రత్యేక అతిథిగా హాజరై విద్యార్థుల ఆర్కిటెక్చర్ కళా వైభవానికి ప్రతికలుగా నిలిచిన డిజైన్లను పరిశీలించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువ వాస్తుశిల్పులు, అధ్యాపకులు, కళాకారులు, పరిశోధకులు పరస్పర అనుభవాలను పంచుకోవడం ద్వారా కొత్త ఆలోచనలు, సృజనాత్మక దృక్పథాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. వాస్తుశిల్పం, వారసత్వ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి వంటి అంశాల్లో యువత సృజనాత్మకత దేశ భవిష్యత్తుకు దోహదపడుతుందని చెప్పారు. సప్త సింధు-2026.. కేవలం ఒక సదస్సు మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్పం, విద్య, యువత సృజనాత్మకతను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఓ గొప్ప వేదిక అని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.









## ఉమ్మడి కృష్ణాజిల్లా సమస్యల పరిష్కారానికి

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక
- రూ.98 లక్షలతో ఆధునీకరించిన జిల్లా పరిషత్ సమావేశ మందిరం ప్రారంభం
- జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణ, ఆదాయ వృద్ధికి ప్రత్యేక చర్యలు
- మహిళా ఉద్యోగుల సంక్షేమానికి క్రెచ్, మహిళా విశ్రాంతి గది ప్రారంభం
- జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహణ
- సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఎం నవీన్, నూజివీడు సబ్ కలెక్టర్ బి వినూత్న, కృష్ణాజిల్లా సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, ఉమ్మడి కృష్ణాజిల్లా అధికారులు

**మచిలీపట్నం: ఆగస్టు 01,(మనం న్యూస్):** ఉమ్మడి కృష్ణాజిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కృష్ణా జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి చైర్పర్సన్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఎం. నవీన్, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, కృష్ణా జిల్లా సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, జిల్లా పరిషత్ సీఈఓ డాక్టర్ జె. అరుణ, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, ఉమ్మడి కృష్ణా జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశానికి ముందు జిల్లా పరిషత్ నిధులతో రూ.98 లక్షల వ్యయంతో ఆధునీకరించిన జిల్లా పరిషత్ సమావేశ మందిరం, చైర్పర్సన్, సీఈఓ చాంబర్లను ప్రారంభించారు. అదేవిధంగా, జిల్లా పరిషత్, స్త్రీ శిశు సంక్షేమ నిధులతో నిర్మించిన మహిళా సాధికారత భవనం ఉద్యోగినుల చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన క్రెచ్, మహిళల విశ్రాంతి గది ప్రారంభించారు. అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ 1962లో నిర్మితమైన చారిత్రక ప్రాధాన్యత కలిగిన జిల్లా పరిషత్ సమావేశ మందిరానికి ఆధునిక హంగులు అద్దడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గతంలో పూర్తిగా కొత్త భవనం నిర్మించాలని ప్రతిపాదించినప్పటికీ అనివార్య కారణాలతో సాధ్యం కాకపోవడంతో ఇంజినీరింగ్ నిపుణుల సూచనల మేరకు భవనాన్ని బలోపేతం చేసి పునర్వైభవం తీసుకొచ్చినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న సీఈఓ డాక్టర్ జె. అరుణ, ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, కాంట్రాక్టర్ రత్నారావు సహా పనుల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని ఆమె అభినందించారు. ఆధునీకరించిన సమావేశ మందిరంలో కృష్ణా జిల్లా ఖ్యాతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేయడం విశేషమన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, కూచిపూడి నాట్యాచార్యుడు పద్మభూషణ్ వెంపటి చిన్నసత్యం, ప్రముఖ ఇంజినీర్, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కేఎల్ రావు, తెలుగు సాహిత్య తొలి జ్ఞానపీఠ గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ వంటి మహనీయుల సేవలను భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో వారి చిత్రపటాలను సమావేశ మందిమందిరంలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఆదాయ వృద్ధికి తీసుకున్న చర్యలు ఇప్పటికే ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. అవనిగడ్డ, మచిలీపట్నం షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా ఏటా సుమారు రూ.50 లక్షలు, జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ ద్వారా మరో రూ.69 లక్షల ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. జిల్లా పరిషత్ స్థలాల్లో పెట్రోల్ బంకుల ఏర్పాటు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ క్రెచ్, మహిళా విశ్రాంతి గదిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్, విస్తృత స్థాయిలో మొక్కల పెంపకం చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణ కోసం అవనిగడ్డతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఉద్యానవనాలు, మామిడి తోటలు అభివృద్ధి చేసి ఆక్రమణలను నివారించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ సభ్యుల గౌరవ వేతనాలకు సంబంధించిన బకాయిలు విడుదల చేసినట్లు పేర్కొన్న ఆమె, పదో తరగతి విద్యార్థులకు అందించే స్టడీ మెటీరియల్ను ఈ విద్యా సంవత్సరంలో కూడా ముందుగానే అందించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

### తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: అధికారులకు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఎం. నవీన్ ఆదేశం

జిల్లాలో వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, గృహ నిర్మాణాలు, తల్లికి వందనం పథకం అమలు, ఎరువుల సరఫరా తదితర ప్రజా సమస్యలపై శనివారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. సమావేశంలో సభ్యులు వివిధ సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఎం. నవీన్ స్పందించి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తీర ప్రాంత మండలాలైన కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక, చల్లపల్లి, బంటుమిల్లి, కృత్తివెన్ను ప్రాంతాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని సభ్యులు కోరారు. చౌడు భూములు అధికంగా ఉండటంతో ప్రత్యామ్నాయ పంటల సాగు సాధ్యం కాదని, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఫీజుల వివరాలను పాఠశాలల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. పామర్రు మండలంలోని పెదమద్దాలి ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుల లేని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. కోడూరు వయ చిన్నాపురం నుంచి మచిలీపట్నానికి వెళ్లే మార్గంలోని వంతెనకు అప్రోచ్ రహదారి నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదని, పనులను పూర్తి చేయాలని కోరారు. తల్లికి వందనం పథకం కింద అర్హులైన కొంతమంది లబ్ధిదారులకు నగదు జమ కాలేదని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్కు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని సభ్యులు కోరారు. బాపులపాడు మండలంలో ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే గూడూరు మండలం మల్లవోలు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీకి సరైన షెడ్ లేక విద్యార్థులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు యూరియా, డీఏపీ వంటి ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని, ఓటీపీ విధానం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించాలని కూడా సభ్యులు కోరారు. సభలో స్పందించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఎం. నవీన్, సభ్యులు ప్రస్తావించిన సమస్యలన్నింటినీ సంబంధిత శాఖలు ప్రాధాన్యతతో తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని, తల్లికి వందనం పథకం కింద నగదు అందని లబ్ధిదారులను గుర్తించి గ్రామ, పాఠశాల స్థాయిలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, జెడ్పీ వైస్ చైర్మన్లు గరికపాటి శ్రీదేవి, గుడిమళ్ళ కృష్ణంరాజు, ఉమ్మడి కృష్ణాజిల్లా అధికారులు, ఎంపీపీ, జడ్పిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహార రంగం.. ఉపాధికి స్వర్ణద్వారం



▸▸ **మహిళల ఆర్థిక సాధికారతకు వినూత్న మార్గాలు**

▸▸ **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,ఆగస్టు,01,(మనం న్యూస్):** పోషకాహార ఉత్పత్తులు, విలువ ఆధారిత ఆహార పదార్థాల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ వంటి రంగాల్లో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, మహిళల ఆర్థిక సాధికారతకు వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా-రైజ్.. నేటివ్ టేబుల్, ఫిక్కీ ఎఫ్ఎల్వో విజయవాడ సంస్థల భాగస్వామ్యంతో ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో శనివారం స్వయం సహాయక సంఘ మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. పోషకాలు మెండుగా ఉండే బ్రౌన్ గుడ్ల ఉత్పత్తి విధివిధానాలపై అవగాహన కల్పించారు. సహజ సిద్ధమైన పద్ధతుల్లో కోళ్ల పెంపకం చేపట్టడం, పోషకాలతో కూడిన గుడ్ల ఉత్పత్తి, మార్కెటింగ్ అంశాలను వివరించారు. యాంటీ బయోటిక్స్ను ఉపయోగించకుండా కేవలం సహజమైన మేత, ఉన్నతమైన పోషకాలతో కోళ్లను ఎలా పెంచాలో వివరించారు. ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందు కు, రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలకు నెలవైన గుడ్ల ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సహజసిద్ధంగా పండించే ధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, పండ్లు, కూరగాయలు, విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులు శరీరానికి అవసరమైన పోషకాలను సమృద్ధిగా అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు. ఇదే సమయంలో పోషకాహారానికి పెద్ద అండ అయిన గుడ్లను సమృద్ధిగా విటమిన్ డి, బీ12తో మరింత పోషకాల గనిగా మార్చేందుకు నేటివ్ టేబుల్ కృషిచేస్తోందన్నారు. సహజ ఆహార ఉత్పత్తులతో సుస్థిర ఆదాయం సమకూరడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతమవుతుందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్కు అందించడం ద్వారా మహిళలు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, సుమబిందు అట్లూరి (ప్రమాణ్ పౌల్ట్రీస్), నేటివ్ టేబుల్ మేనేజింగ్ పార్టనర్ చరిత మూల్పూరి తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా-వీవెన్స్ గ్రూప్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం




**గాంధీనగర్ ఆగస్టు 1 మనం న్యూస్:** ఆస్ట్రేలియాలోని ప్రముఖ విద్యాసంస్థ యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా (యూడబ్ల్యూఏ), వీవెన్స్ గ్రూప్ మధ్య విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల సహకార రంగాల్లో ఐదేళ్లపాటు వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదిరింది. విజయవాడలోని నోవోటెల్ వరుణ్ హోటల్లో శనివారం జరిగిన సమావేశంలో ఈ భాగస్వామ్యాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, శిక్షణ శాఖ సహాయ మంత్రి జూలియన్ హిల్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, పరిశ్రమలకు కొత్త అవకాశాలు లభిస్తాయని తెలిపారు. వీవెన్స్ గ్రూప్ అధ్యక్షుడు అర్జున్ సురపనేని మాట్లాడుతూ, అంతర్జాతీయ ప్రమాణాల విద్యను స్థానిక అవసరాలకు అనుగుణంగా అందిస్తూ, భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. ఈ ఒప్పందం కింద ఆరోగ్యం, ఆడియాలజీ, పునరుత్పాదక ఇంధనం, కృత్రిమ మేధస్సు (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, సైబర్ భద్రత, బయోడిజైన్ తదితర రంగాల్లో సంయుక్త కార్యక్రమాలు చేపట్టనున్నారు. అలాగే ముంబై, చెన్నైలో యూడబ్ల్యూఏ క్యాంపస్ల ఏర్పాటుతో పాటు ఆంధ్రప్రదేశ్లో ప్రపంచ స్థాయి విద్య, పరిశోధన, పరిశ్రమల అనుసంధానానికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు రవి వేమూరు, యూడబ్ల్యూఏ డిప్యూటీ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జెన్నిఫర్ హోవెల్, హెచ్సీఎల్టెక్ ప్రతినిధి సురేష్ బాబు, యూడబ్ల్యూఏ, వీవెన్స్ గ్రూప్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పంటల బీమా నమోదు గడువు ఆగస్టు 15 వరకు పొడిగింపు

▸▸ **మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం**




**జగ్గయ్యపేట, ఆగస్టు 1: మనం న్యూస్:** ఖరీఫ్-2026 సీజన్కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి మినహా అన్ని నోటిఫై చేసిన పంటలకు పంటల బీమా నమోదు గడువును ఆగస్టు 15 వరకు పొడిగించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. శనివారం జగ్గయ్యపేటలోని కృష్ణ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో కేంద్ర వ్యవసాయ శాఖ, బీమా సంస్థలతో సమన్వయం చేసి రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని గడువును పొడిగించడం రైతాంగంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రైతులు పంటల బీమాను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పంటల బీమా రైతుకు ఒక భద్రతా కవచం లాంటిదని, అనుకోని పరిస్థితుల్లో పంట నష్టపోయినా రైతు కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. రుణగ్రహీతలు, రుణేతర రైతులు అనే తేడా లేకుండా ప్రతి అర్హ రైతు సాగు చేసిన ప్రతి ఎకరానికి ఆగస్టు 15లోపు పంటల బీమా నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**కేడీసీసీబ్యాంకు రైతులకు అండగా ఉంటుంది**

కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకుతో అనుబంధంగా ఉన్న రైతులందరూ మా బ్యాంకు 59 శాఖలు, 425 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ద్వారా పంటల బీమా నమోదు చేసుకోవచ్చని నెట్టెం రఘురాం తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బీమా నమోదు ప్రక్రియలో అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు కేడీసీసీబ్యాంకు యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని చెప్పారు. బ్యాంకు శాఖల మేనేజర్లు, సిబ్బంది, పిఏసిఎస్ సీఈఓలు ప్రతి గ్రామంలో రైతులను చైతన్యపరిచి, ఒక్క అర్హ రైతు కూడా పంటల బీమాకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైతులకు దరఖాస్తు నమోదు, అవసరమైన పత్రాల పరిశీలన, సాంకేతిక సహాయం తదితర సేవలను బ్యాంకు ద్వారా అందిస్తామని తెలిపారు. రైతులు బ్యాంకులు, పిఏసిఎస్ కామన్ సర్వీస్ సెంటర్లు , రైతు సేవా కేంద్రాలు, ఎన్సిఐపి మొబైల్ యాప్ లేదా వ్యవసాయ శాఖ అధికారుల సహాయంతో పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవచ్చని చెప్పారు. చివరి రోజు వరకు వేచి ఉండకుండా ముందుగానే నమోదు చేసుకోవాలని సూచిస్తూ, పంటల బీమా నమోదు చేయని రైతులు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం సంభవించినప్పుడు ప్రభుత్వ పరిరక్షణను కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని, రైతుల ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ అవసరమైన ప్రతి నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటోందని నెట్టెం రఘురాం పేర్కొన్నారు. చివరిగా, కృష్ణా జిల్లా రైతులందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆగస్టు 15లోపు తప్పనిసరిగా పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవాలని, ఏ సందేహాలున్నా సమీపంలోని కేడీసీసీ బ్యాంకు శాఖ లేదా పిఏసిఎస్ ను సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి సొసైటీ అధ్యక్షుడు ముల్లంగి రామకృష్ణారెడ్డి గౌరవరం సొసైటీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు కృష్ణ ఫార్మా సొసైటీ అధ్యక్షుడు యానాల గోపీచంద్ పెనుగంచిప్రోలు సొసైటీ ప్రెసిడెంట్ కర్ల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లకల్లు మక్కపేట రోడ్ల గుంతలను పూడ్చిన వైఎస్సార్సీపీ నేతలు

▸▸ **రోడ్లపై గుంటలను కూడా ప్రభుత్వం పట్టించుకోవటం లేదు**

▸▸ **జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ధ్వజం**



**జగ్గయ్యపేట ఆగస్టు 1: మనం న్యూస్:** రోడ్లపై గుంటలను కూడా పూ డ్చలేని స్థితిలో ప్రభుత్వము ఉందని ప్రతిపక్ష నేతలే ప్రజల ఇబ్బందులను చూడలేక గుంటలు పూడిచాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు విమర్శించారు. జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామంలోని పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మక్కపేట రోడ్డు పెద్ద కాలవ వరకు తీవ్రంగా దెబ్బతిన్న రహదారిపై ఏర్పడిన గుంతలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పూడ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు స్వయంగా పాల్గొని ట్రాక్టర్ ద్వారా మెటల్ తరలించి గుంతలను పూడ్చించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, చిల్లకల్లు-మక్కపేట రహదారి దుస్థితిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ప్రభుత్వానికి విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రహదారి అధ్వాన్నంగా మారడంతో ప్రతిరోజూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోయి కుటుంబాలు విషాదంలో మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ జగ్గయ్యపేట నియోజకవర్గంలో రహదారుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రతిరోజూ ఇదే రహదారిపై ప్రయాణిస్తున్నప్పటికీ సమస్యను పట్టించుకోకుండా చూస్తూ ఊరుకోవడం బాధాకరమని విమర్శించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూడకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వయంగా ట్రాక్టర్లతో మెటల్ తరలించి గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జగ్గయ్యపేట నియోజకవర్గంలోని దెబ్బతిన్న రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సామాన్య ప్రజలు, కార్యకర్తలు, తదితరులు స్వయంగా పాల్గొని పై గుంతలు పూడ్చారు.

## పామర్రు శృతి ఆసుపత్రి లో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలకు విశేష స్పందన



**పామర్రు, ఆగస్టు 01: (మనం న్యూస్):** పామర్రు పట్టణంలో గల శృతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు శనివారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ మరియు సంతానం లేని వారికి అవసరమైన ఉచిత స్కానింగ్ పరీక్షలను నిర్వహించారు. విజయవాడ హెచ్ సి జి క్యాన్సర్ సెంటర్, మరియు శృతి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ వైద్య పరీక్షలకు ప్రజల నుండి విశేషాలు స్పందన లభించింది. పామర్రు సమీప చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 290 మంది మహిళలు ఈ వైద్య పరీక్షల్లో పాల్గొని వారికి ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణురాలు డాక్టర్ మరియు అనిత లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరితోపాటు పురుషులు కూడా రొమ్ము క్యాన్సిల్ నిర్ధారణ పరీక్షలు జరిపించుకున్నారు. దీనితోపాటు సంతానలేమి దంపతులకు అవసరమైనవారికీ ఒయాసిట ఐవీఎఫ్ ఫెర్టిలిటీ వైద్య నిపుణులు సుజాత ఎల్లంకి, డాక్టర్ అనితలు వచ్చాక పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలను సలహాలు అందజేశారు. కార్యక్రమంలో శృతి ఆసుపత్రి యాజమాన్య డైరెక్టర్ శేఖర్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**మునగచర్ల, ఆగస్టు1(మనం న్యూస్):** నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశానుసారం మునగచర్లలోపేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు కలిసి పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకుడు పంగులూరి వెంకటరావు,కూటమి నాయకులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్యుల్లోని 10 కుటుంబాలకు ఉచిత పెన్షన్ పంపిణీ

**▸▸ ఆగస్టు నెల (68 వ నెల)'వాసవీ వృధ్యాప్య పెన్షన్స్' పంపిణీ**

**నందిగామ,ఆగస్టు1(మనం న్యూస్):** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో శనివారం కార్యక్రమం జరిగింది. ఒక్కో కుటుంబానికి రూ.750 చొప్పున 10 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ 7,500 రూపాయలు పంపిణీ జరిగింది. చింతలపాడు గ్రామ వాస్తవ్యులు, చందర్లపాడు లోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి మండలం ఎంఇవో గా పనిచేసి రిటైర్మెంట్ అయి ప్రస్తుతం హైదరాబాదులో నివసిస్తున్న కొప్పు రాధాకృష్ణమూర్తి ధర్మపత్ని స్వర్గీయ కొప్పు కస్తూరి దేవి (ప్రభుత్వ పాఠశాల గ్రేడ్ 1 హిందీ పండిట్) ని స్మరించుకుంటూ వారి కుమారులు - కోడళ్ళు మరియు మనుమలు - మనుమరాళ్ళు సౌజన్యం వారి కుటుంబం తరపున స్థానికంగా ఉన్న వారి అన్న కుమారుడు కొప్పు యల్లమంద అంబారుపేట వారి చేతుల మీదుగా పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు పబ్బతి జనార్దనరావు, మహంకాళి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




## దేవాదాయ శాఖలో పదవికే వన్నెతెచ్చిన
# మెరుగు మాల అసిస్టెంట్ కమిషనర్ లలిత

**మచిలీపట్నం, ఆగస్టు1,(మనం న్యూస్):** మచిలీపట్నం జగన్నాధపురం జగన్నాథ స్వామి దేవాలయ ప్రాంగణంలోదేవాలయ ఉద్యోగి మెరుగు మాల వెంకటరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ ఆత్మీయులు బంధుమిత్రులు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీలలిత ముఖ్యఅతిథిగా పాల్గొని నీతి నిజాయితీగా సేవలందించిన వెంకటరెడ్డి అందరికీ ఆదర్శమని భగవంతునిఆశీస్సులు ఉండటం చేత చిరు ఉద్యోగి వెంకటరెడ్డి అరుణ దంపతుల కుమార్తె కుమారుడు అమెరికాలో స్థిరపడి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని పేర్కొన్నారు. ప్రముఖ న్యాయవాది జగన్నాధపురం వాస్తవ్యులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా జగన్నాథ స్వామి దేవాలయంలో అసిస్టెంట్ గా పని చేస్తూ దేవాలయ అభివృద్ధికి వెంకటరెడ్డి కృషిచేశారని దేవాలయ అభివృద్ధికి కీర్తిశేషులు మాదిరెడ్డి పాండురంగారావు పూర్వపు ఈవో తిక్కిశెట్టి మోహన్ రావు పలువురు ప్రముఖుల సహకారంతో దేవాలయ ప్రాంగణంలో



దుకాణాల నిర్మించి ఆలయానికి ఆదాయాన్ని చేకూర్చిన సంగతిని సభలో లంకిశెట్టి బాలాజీ తెలియజేశారు. జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షులు గడ్డం రాజు మాట్లాడుతూ పూరి జగన్నాథ్ స్వామి దేవాలయం తర్వాత అత్యంత ప్రాచీన 600 సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయం ఈ జగన్నాథ స్వామి దేవాలయం అని సుభద్ర బలరామ సహిత జగన్నాథుడిగా స్వామి భక్తుల పూజలు అందుకుంటున్నారని జగన్నాథుడు దేవాలయంలో ఉద్యోగిగా 36 సంవత్సరాలు సేవ చేసి ఇక్కడే ఉద్యోగ విరమణ చేయడం వెంకటరెడ్డి అదృష్టమని జగన్నాథుడి ఆశీస్సులతో శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని గడ్డం రాజు అభిలాషించారు. వెంకటరెడ్డి అరుణ దంపతులను విచ్చేసిన ప్రముఖులు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు బంధువులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు సుధీర్ ఆచార్యులు ఆర్టీసీ ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి జొన్నలగడ్డ రాజేష్, రామలింగ స్వామి దేవస్థానం ఈవో ఆంజనేయ స్వామి జోడిగుడులు ఈవో తిక్కిశెట్టి రామ్మోహన్రావు గంపల కృష్ణ చైర్మన్, గంపల గంగ భవాని లంకిశెట్టి సాయిబాబు తదితరులు మెరుగు మాల సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. ఈ వీడ్కోలు సభలో పలు దేవస్థానాలు సిబ్బంది పాల్గొన్నారు

# రెండేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించిన బొండా ఉమా



**విజయవాడ, ఆగస్టు 1:** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 31వ డివిజన్ ముత్యాలంపాడులో శనివారం 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. గవర్నమెంట్ ప్రెస్ సమీపంలోని వర్ధన చర్చి వద్ద నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'రెండేళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి' ప్రచారానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు.సెంట్రల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరింత అభివృద్ధి దిశగా పనిచేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని బొండాఉమా పేర్కొన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాట్ల రాజేష్, ఇంచార్జ్ కాకొల్లు మహేంద్రనాథ్ (బాబీ), దేవరపు మాల్యాద్రి, మురళి, గోవింద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపి మండల నేతబూడిద నరసింహారావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తన్నీరు నాగేశరావు



**జగ్గయ్యపేట ఆగస్టు 1మనం న్యూస్:** జగ్గయ్యపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు బూడిదనరసింహారావు జన్మదిన సందర్భంగా నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి నేతలు శుభాకాంక్షలు తెలిపారు. చిల్లకల్లు గ్రామంలో జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు జన్మదిన సందర్భంగా వారిచేత కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు స్థానిక వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన



**ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

జగ్గయ్యపేట ఆగస్టు 1 మనం న్యూస్ః సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రభుత్వం పాలన సాగిస్తోందని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. పట్టణంలోని 23వ వార్డు మిట్టగూడెం మసీదు సెంటర్లో అర్హులైన లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం మరియు అభివృద్ధి రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు ఇంటి వద్దకే చేరేలా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, గ్రామీణ రహదారులు, తాగునీటి పథకాలు, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారదర్శక పరిపాలన, సాంకేతిక వినియోగం, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు ఆకర్షణీయంగా మార్చి పరిశ్రమలు, ఐటీ, వ్యవసాయం, సేవారంగాలలో పురోగతి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు సమాన అభివృద్ధి కల్పించాలనే సంకల్పంతో పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, ఆరోగ్య కేంద్రాలు, విద్యా సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు.పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తమకు అందిస్తున్న పెన్షన్ ఎంతో ఉపయుక్తంగా ఉందని, ఇంటి వద్దకే వచ్చి అందజేయడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ పి వి వీ డి ప్రసాద్, కౌన్సిలర్స్ దువ్వల రమాదేవి రామకృష్ణ, నకిరకంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, నేతలు వేధులాపురి సైదా, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ మదార్, రాష్ట్ర మైనార్టీ సెల్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సయిద్ అన్వర్, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ అక్బర్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఉమ్మర్, పునుగుపాటి పుల్లారావు, కుకుట్ల రామలింగేశ్వర రావు, ముళ్ళపూడి అప్పారావు, మారేపల్లి శౌరి, షేక్ ఇజాజ్, షేక్ సబ్బు, షేక్ ఇంతియాజ్, పితాని శ్రీనాథ్, ఊటుకూరి రామకృష్ణ, షేక్ గౌస్య, మొగిలి సైదులు, షేక్ మాబు మియా, బాలిబాబు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు పంపిణీ.. మిగిలిన వారికి దశలవారీగా రిజిస్ట్రేషన్

**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 1 (మనం న్యూస్ )** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని నేతాజీ కాలనీ, పి.వి. నరసింహారావు రోడ్, తుంగం రాములు వీధి ప్రాంతాల బీ-ఫారం పట్టాదారులకు ఎ_306 ప్రకారం భూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. శనివారం 31వ డివిజన్ ముత్యాలంపాడులో నిర్వహించిన కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని), ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తొలి విడతలో 40 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేశారు. మిగిలిన సుమారు 400 మంది అర్హులకు కూడా దశలవారీగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తామని ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూ పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గతంలో ఈ భూములు ఇరిగేషన్ క్లాసిఫికేషన్లో ఉండటం, న్యాయపరమైన అంశాల కారణంగా జాప్యం జరిగినప్పటికీ ప్రస్తుతం ఎ_306తో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఒరిజినల్ అలాట్మెంట్ పొందిన అర్హులందరికీ ముందుగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి, అనంతరం మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. కుటుంబ అవసరాలకు అనుగుణంగా నిబంధనల మేరకు కుటుంబ సభ్యుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు.రిజిస్ట్రేషన్ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన అధికారిక ఫీజులను మాత్రమే బ్యాంకు ద్వారా చెల్లించాలని ప్రజలకు సూచించారు. అవసరమైన బీ-ఫారం, పట్టా, ఆధార్, పన్ను రసీదులు తదితర పత్రాలను స్థానిక నాయకులకు అందజేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేరుస్తామని, బీ-ఫారంలో ఉన్న ప్రతి అర్హ కుటుంబానికి రిజిస్ట్రేషన్ పూర్తయ్యే వరకు వెనక్కి తగ్గబోమని ఎమ్మెల్యే బొండా ఉమ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, 31వ డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాట్ల రాజేష్, ఇన్చార్జ్ కాకొల్లు మహేంద్రనాథ్ (బాబీ), దేవరపు మాల్యాద్రి, మురళి, గోవింద్ తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# బీజేపీపై సోషల్ మీడియాలో అసత్య పోస్టులు



**సైబర్ క్రైంకు ఫిర్యాదు**

విజయవాడ, తూర్పు ఆగస్టు 1 (మనం న్యూస్)ః భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖపై సోషల్ మీడియాలో అసత్య, అభ్యంతరకర, పరువునష్టం కలిగించే పోస్టులు ప్రచారం చేస్తున్న ఫేస్బుక్ ఖాతాలు, పేజీలు, గ్రూపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర శాఖ శనివారం విజయవాడ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.కొన్ని ఫేస్బుక్ ఖాతాలు, గ్రూపుల ద్వారా పార్టీ, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులను లక్ష్యంగా చేసుకుని అవమానకర పోస్టులు, వీడియోలు, వ్యాఖ్యలు ప్రచారం చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొంది. అలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్వరాన్ని వక్రీకరించి అభ్యంతరకర పదజాలంతో కూడిన వీడియోను సోషల్ మీడియాలో ప్రసారం చేసినట్లు ఆరోపించింది.ఇలాంటి పోస్టులు ప్రజల్లో అపోహలు సృష్టించడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉందని, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని బీజేపీ రాష్ట్ర శాఖ తెలిపింది.సంబంధిత ఫేస్బుక్ ఖాతాలు, పేజీలు, గ్రూపుల నిర్వాహకులను గుర్తించి, సమాచార సాంకేతిక చట్టం (ఐటీ చట్టం)తో పాటు వర్తించే ఇతర చట్టాల ప్రకారం విచారణ జరిపి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులను బీజేపీ రాష్ట్ర శాఖ కోరింది.

# ప్రజా వ్యతిరేక విధానాలు వీడాలి

**'చలో ఢిల్లీ' విజయవంతానికి పాదయాత్రలకు పిలుపు**

**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 1 (మనం న్యూస్)ః** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలని, లేకపోతే ప్రజాగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య హెచ్చరించారు. విజయవాడలోని దాసరి భవన్లో శనివారం సీపీఐ నగర కార్యవర్గ సమావేశం ఈమని దాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఈశ్వరయ్యతో పాటు జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్ను ఈశ్వరయ్య ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, విద్య, వైద్యం అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా పాలకులు రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు.ప్రజల సమస్యలపై ప్రశ్నించే వారిపై కక్షసాధింపు చర్యలు సరికాదని పేర్కొన్న ఆయన, ప్రభుత్వాలు ఇప్పటికైనా విధానాలు మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సెప్టెంబర్ 1న నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ, ఆగస్టు 6 నుంచి 15 వరకు నగరవ్యాప్తంగా ప్రజా చైతన్య పాదయాత్రలు, ఆగస్టు 17 నుంచి 26 వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, కె.వి. భాస్కరరావు, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, తాడి పైడయ్య, అప్పురాబోతు రాము, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసాతో రూ.98.12 కోట్ల పెన్షన్ల పంపిణీ



విజయవాడ, తూర్పు ఆగస్టు 1 (మనం న్యూస్)ః పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా పథకం బాసటగా నిలుస్తోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్రావు తెలిపారు. శనివారం ఆటోనగర్ సమీపంలోని జేడీ నగర్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్రావు పేర్కొన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ, ఎన్టీఆర్ జిల్లాలో 2,24,793 మంది లబ్ధిదారులకు రూ.98.12 కోట్ల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సిబ్బంది ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారని చెప్పారు. పంపిణీ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు .కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా ఉదయభాను అభిమానులు

- జన్మదినాన పలు సేవా కార్యక్రమాలు
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, బిస్కెట్ల పంపిణీ

జగ్గయ్యపేట ఆగస్టు 1 మనం న్యూస్ః జనసేన పార్టీ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సర్దార్ సామినేని ఉదయభాను జన్మదినాన్ని పురస్కరించుకుని జగ్గయ్యపేట నియోజకవర్గంలోని తక్కెళ్ళపాడు, షేర్ మహమ్మద్పేట, బలుసుపాడు, అనుమంచుపల్లి, గౌరవరం తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం పలు సేవా కార్యక్రమాలను జనసేన నాయకులు బండి నరేష్, మేడపురెడ్డి కృష్ణానాయుడు, యనముల సింధూరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పేద విద్యార్థులకు నోట్బుక్స్, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేసి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో సామినేని ఉదయభాను జన్మదిన కేక్ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొని జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ సేవను రాజకీయాలకు అతీతంగా భావిస్తూ విద్య, వైద్యం, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు సర్దార్ సామినేని ఉదయభాను అని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలిగి, ప్రజలకు మరెన్నో సేవలు అందించేలా భగవంతుడు ఆశీర్వదించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులు ఈమని కిషోర్, చిలుకూరి శిరీష, గుంటక సునీత, బెంబవరపు కృష్ణకుమారి, నారికేల్ల కవిత మరియు ఆయా గ్రామాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'సప్తసింధు' దేవాలయ వాస్తుశిల్ప సదస్సులో ఎమ్మెల్యే సుజనా చౌదరి

- దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. జ్ఞాన నిలయాలు
- కమిషనర్ రామచంద్ర మోహన్



విజయవాడ పశ్చిమ, ఆగస్టు 1 (మనం న్యూస్): విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్పీఏ)లో ఏఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సప్తసింధు' దేవాలయ వాస్తుశిల్ప సదస్సు శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.భారతీయ దేవాలయాల వెనుక ఉన్న ప్రాచీన ఇంజనీరింగ్, వాస్తుశిల్పం, శాస్త్రీయ సూత్రాలపై యువతకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహించారు. ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ది హన్స్ ఇండియా, హెచ్ఎంటీవీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, పండితులు, ఆర్కిటెక్చర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ మాట్లాడుతూ, దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా సంస్కృతి, సంప్రదాయాలు, ప్రాచీన విజ్ఞానానికి నిలయాలని అన్నారు. ప్రతి దేవాలయ నిర్మాణం ఒక ప్రత్యేక అధ్యయన అంశమని, గంగ, చాళుక్య, విజయనగర నిర్మాణ శైలుల విశిష్టతను ప్రతిబింబిస్తుందని వివరించారు. మధురై మీనాక్షి అమ్మవారి ఆలయం వంటి చారిత్రక దేవాలయాలను ఆర్కిటెక్చర్ విద్యార్థులు అధ్యయనం చేయాలని సూచించారు .కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, సామాజికవేత్త యామిని సాధినేని తదితరులు పాల్గొన్నారు. భారతీయ వారసత్వ వైభవాన్ని భావితరాలకు చేరవేసే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహించిన ది హన్స్ ఇండియా, హెచ్ఎంటీవీ యాజమాన్యాలను పలువురు అభినందించారు.

# 'ఇంటింటికీ తెలుగుదేశం'



- ప్రజల ఆశీర్వాదమే కూటమి ప్రభుత్వానికి బలం
- ఎంపీ కేశినేని చిన్ని

విజయవాడ, తూర్పు ఆగస్టు 1 (మనం న్యూస్): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాధ్యత అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన విజయవాడ సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. సెంట్రల్ నియోజకవర్గంలోని 31వ డివిజన్ ముత్యాలంపాడులో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి, పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్ ఆరుబావుల సెంటర్లో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పశ్చిమ ఇన్చార్జి బుద్ధా వెంకన్నతో కలిసి ఇంటింటికీ వెళ్లిన ఎంపీ చిన్ని ప్రజలను కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం, పార్టీ కార్యకర్తల అంకితభావమే తెలుగుదేశం పార్టీకి బలమని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ మంచి పనులను తీసుకెళ్లి ప్రజలతో మరింత మమేకం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యకర్తలతో సెల్ఫీ వీడియో పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సెల్ఫీ వీడియో తీశారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ పాల్గొనడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో ప్రతి ఇంటికీ పార్టీ సందేశాన్ని తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యకర్తల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

